www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 04 సంచిక : 68 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com బుధవారం 24 - 06 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



బాసర జ్ఞాన సరస్వతి ఆలయం ప్రాంగణంలో.. అమ్మవారి కిరీటం, హుండీ చోరీ

# ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62కు పెంపు

- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం
- రాష్ట్రంలో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గంలో కీలక నిర్ణయాలు
- రూ.34 వేల కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం ఆమోదం
- సుమారు 35 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్
- దాదాపు 80కు పైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపిన కేబినెట్



**అమరావతి :**
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న దాదాపు రూ.34,000ల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35,000ల ఉద్యోగాల కల్పనకు సంబంధించిన నిర్ణయాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం దాదాపు 80కి పైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. అమరావతి పరిధిలోని ఉండవల్లి ప్రాంతంలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన పనులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏపీ జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.130 కోట్ల పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో 5 స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదించింది.విశాఖ, తిరుపతి, కర్నూలు, అన్నవరం ప్రాంతాల్లోనూ పర్యాటక ప్రాజెక్టులకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ - మిగతా 2 లో

## విశాఖ పరిశ్రమలపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు



- విశాఖ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం, ఇద్దరు కార్మికుల మృతి
- పరిశ్రమల్లో తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని పవన్ ఆదేశం
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

**విశాఖపట్నం :**
విశాఖపట్నం సమీపంలోని అనకాపల్లి జిల్లా, పరవాడ ఫార్మా సిటీలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, విశాఖ పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని పరిశ్రమల్లో తక్షణమే భద్రతా తనిఖీలు (సేఫ్టీ ఆడిట్) నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పరవాడ మండలం, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని 'దక్షినా ఎనర్జీ' కెమికల్ - మిగతా 2 లో




## అమరావతికి మేము వ్యతిరేకం కాదు

- వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి
- అమరావతి పేరుతో జరుగుతున్న అవినీతికి మాత్రమే తాము వ్యతిరేకమన్న మిథున్
- మదనపల్లె మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అడ్డుకుందని మండిపాటు
- కూటమి పాలనలో మామిడి రైతులు ఎంతో నష్టపోయారని ఆవేదన




## జులై 5 నుంచి నిరవధిక నిరాహార దీక్ష

- మహారాష్ట్ర ఆర్టీఐ నిబంధనల సవరణలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్
- ఫీజుల పెంపు, ఐడీ ప్రూఫ్ తప్పనిసరి చేయడంపై అభ్యంతరం
- 'ఒక దరఖాస్తు–ఒక అంశం' నిబంధనను వ్యతిరేకించిన హజారే

## 'సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు'



- సింధూ జలాల వివాదంపై పాక్‌కు భారత్ గట్టి కౌంటర్
- పీఓకేలో ఆందోళనల వెనక భారత్ హస్తం ఉందన్న వ్యాఖ్యలను తోసిపుచ్చిన భారత్
- పాక్ అనుసరిస్తున్న విధానాలే పీఓకేలో ఆందోళనలకు కారణమని వ్యాఖ్య
- దోపిడీ, అణచివేతకు పాల్పడటం వల్లే ప్రజలు రోడ్లపైకి వస్తున్నారన్న రణధీర్ జైస్వాల్

**ఢిల్లీ :**
పాకిస్థాన్ జల భద్రతకు ముప్పు వాటిల్లితే భారత్‌పై యుద్ధానికి దిగుతామని పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. పాకిస్థాన్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడంతో పాటు మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి అంతర్జాతీయ దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి ఆరోపణలు చేస్తోందని విమర్శించింది. అలాగే, పాక్ అక్రమిత కశ్మీర్‌లో జరుగుతున్న ఆందోళనల వెనక భారత్ హస్తం ఉందన్న - మిగతా 2 లో

ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షల సడలింపు

## భారత్‌కు భారీ ఊరట!

- ఆగస్టు 21 వరకు 60 రోజుల పాటు చమురు అమ్మకాలకు అనుమతి
- ఈ నిర్ణయంతో ప్రపంచ మార్కెట్లో తగ్గిన ముడి చమురు ధరలు
- భారత్‌కు రష్యా, గల్ఫ్ దేశాలపై ఆధారపడటం తగ్గించుకునే అవకాశం
- హర్మూజ్ జలసంధిలో భద్రత పెరగడం భారత్‌కు వ్యూహాత్మకంగా కలిసొచ్చే అంశం




## పద్మశ్రీ పురస్కారాలు అందుకున్న రాజేంద్రప్రసాద్, మురళీమోహన్

- రాష్ట్రపతి భవన్ వేదికగా అట్టహాసంగా పద్మ పురస్కారాల ప్రదానం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్న రాజేంద్రప్రసాద్, మురళీమోహన్
- కార్యక్రమానికి హాజరైన మోదీ, అమిత్ షా

**ఢిల్లీ :**
మన తెలుగు చలనచిత్ర పరిశ్రమకు జాతీయ స్థాయిలో మరోసారి గర్వించదగ్గ గౌరవం దక్కింది. దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ వేదికగా పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవ కార్యక్రమం ఈరోజు అత్యంత వైభవంగా జరిగింది. వివిధ రంగాల్లో దేశానికి విశేష సేవలు అందించిన ప్రముఖులకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అత్యున్నత పౌర పురస్కారాలను అందజేశారు. ఈ విడతలో మొత్తం 47 మందికి పద్మశ్రీ అవార్డులు ప్రదానం చేయగా.. అందులో మన టాలీవుడ్ లెజెండ్స్ ఉండటం విశేషం.నాలుగు - మిగతా 2 లో



లక్ష ఇళ్ల నిర్మాణ పథకానికి

## పేరు సూచిస్తే లక్ష రివార్డ్




- తెలంగాణ హౌసింగ్ బోర్డ్ బంపర్ ఆఫర్
- హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి భారీ పథకం
- పథకానికి మంచి పేరు సూచిస్తే లక్ష రూపాయల నగదు బహుమతి
- తెలంగాణ హౌసింగ్ బోర్డ్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సూచనలు పంపాలి
- జూన్ 28వ తేదీ తుది గడువు

**హైదరాబాద్ :**
హైదరాబాద్ నగరంలో ప్రతిపాదిత భారీ గృహ నిర్మాణ పథకానికి ఆకర్షణీయమైన పేరును సూచించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రజలను కోరుతోంది. ఈ పథకానికి అత్యుత్తమ పేరును సూచించిన విజేతకు తెలంగాణ గృహనిర్మాణ సంస్థ (టీజీహెచ్‌బీ) రూ. లక్ష నగదు బహుమతిని ప్రకటించింది.ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) - మిగతా 2 లో



## ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక స్కాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ కన్ను మెట్రో భూములపై పడిందన్న కేటీఆర్
- సొంత మనుషులకు భూములు కట్టబెట్టేందుకే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ

**హైదరాబాద్ :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డికి ఒక్కటే ఎజెండా ఉందని, అది మెట్రో భూముల స్కామ్ అని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల - మిగతా 2 లో

# హైదరాబాద్ మెట్రోపై కేంద్రమంత్రులతో చర్చలు ఫలప్రదం

- ఫేజ్-1 వాల్యుయేషన్, ఫేజ్-2 విస్తరణకు కన్సల్టెంట్ నియామకం
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన చర్చలు ఫలప్రదం
- మెట్రో ఫేజ్-1 వాల్యుయేషన్, ఫేజ్-2 విస్తరణ కన్సల్టెంట్‌గా ఎస్‌బీఐ క్యాప్స్
- కన్సల్టెంట్ నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ



**హైదరాబాద్ :**
హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం, విస్తరణపై కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం ఖట్టర్ నివాసంలో ఈ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్- 1 వాల్యుయేషన్, ఫేజ్–1 స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ, మెట్రో ఫేజ్–2 విస్తరణకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్రమంత్రులు, సీఎం ఏకాభిప్రాయానికి వచ్చారు. కన్సల్టెంట్‌గా ఎస్బీఐ క్యాప్స్‌ను ఎంపిక చేశారు.మెట్రో ఫేజ్–1 వాల్యుయేషన్, ఫేజ్–2 విస్తరణ, ఇతర అంశాలపై ఎస్బీఐ క్యాప్స్ సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఆ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగా - మిగతా 2 లో

# సంపాదకీయం

## నడకదారి ఇక పౌరుల హక్కు



నగరాలు, పట్టణాలు, పల్లెటూళ్లన్న తేడా లేకుండా ఇకపై ప్రతి రహదారికీ పాదచారులు నడవటానికి వీలుగా ఫుట్‌పాత్‌లు ఉండి తీరాలనీ, ఇందుకు సంబంధించి ఒక చట్టం తీసుకురావాలనీ సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం ఇచ్చిన ఆదేశం పౌరులకు ఉపశ మనం కలిగిస్తుంది. ఈ తీర్పు ప్రాముఖ్యతేమంటే... జీవించే హక్కుకు పూచీపడుతున్న రాజ్యాంగంలోని 21వ అధికరణాన్ని, దాంతోపాటు దేశంలో ఎక్కడికైనా వెళ్లే, స్థిరపడే, కలుసుకునే స్వేచ్ఛను వాగ్దానంచేసే అధికరణం 19(1) (ఎ), (బి), (సి), (డి)లను మరింత విస్తృతీకరించటం. దీని పర్యవసానంగా రోడ్లపక్కన ఫుట్‌పాత్‌లుండటం ఇకపై పౌరుల ప్రాథమిక హక్కుల్లో ఒకటవుతుంది. అయితే ఈ ఆదేశాలిచ్చే ముందు అసలు ఎన్ని నగరాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో ఫుట్‌పాత్‌లున్నాయో... వాటిల్లో ఎన్ని పనికొచ్చే విధంగా ఉన్నాయో గణాంకాలివ్వాలని ధర్మాసనం రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతా లను ఆదేశించాల్సింది. బహుశా అలాంటి ఆదేశం ఇస్తే దీర్ఘకాలం ఎదురుచూపులు చూడటం తప్ప ఫలితం ఉండబోదని న్యాయమూర్తులు భావించి ఉంటారు. న్యాయ స్థానాలు అడిగినప్పుడు ప్రభుత్వాలు తగిన సమాచారం ఇవ్వకపోవటం, వాయిదాలు కోరటం పర్యవసానంగా దేశంలో చాలా కేసులు పెండింగ్‌లో పడుతున్నాయి.వాస్తవానికి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, రహదారుల మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఉన్న ఫుట్‌పాత్‌ల సంఖ్యను క్రోడీకరించినట్టు లేదు. ఫుట్‌పాత్‌ల నిర్మాణం, నిర్వహణ సాధారణంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల నిర్వహణలో ఉంటాయి. కేంద్రం తల్చుకుంటే ఈ వివరాలు సేకరించి జాతీయ స్థాయి డేటా రూపొందించగలదు. కానీ ఆ అవసరం ఉందని భావించాలి గదా! ఫుట్‌పాత్‌లు అనేవి మన దేశంలో బ్రహ్మపదార్థం లాంటివి. రోడ్డుపక్కన ఎక్కడో ఒకచోట ఇటుక, సిమెంట్, టైల్స్ శిథిలాలుంటే ఒకప్పుడు ఇక్కడ ఫుట్‌పాత్ ఉండేదని అను కోవటం తప్ప చాలాచోట్ల వాటి జాడ కనబడదు. నగరాలూ, పట్టణాల్లో రోడ్డెక్కిన పాదచారి క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లటం కోసం దారిలో గోతులు, రాళ్లురప్పలూ ఉన్నాయేమో జాగ్రత్తగా చూసుకుంటూ నడవక తప్పని స్థితి. వీటి సంగతలావుంచి ట్రాఫిక్ రద్దీ సమయాల్లో ద్విచక్రవాహనదారులు అసహనంతో ఆ నడకదారులను సైతం కాజేస్తారు.ఇక చిన్నా చితకా వ్యాపారాలు చేసుకునేవారు సరేసరి. హైదరాబాద్‌లో మెట్రో రైల్ వచ్చాక స్టేషన్లకు అటూ ఇటూ ఫుట్‌పాత్‌లపై రెస్టారెంట్లు వెలిసి పాదచారుల్ని సవాలు చేస్తున్నాయి. తోపుడు బండి లేదా సైకిళ్లపై వ్యాపారాలు చేసుకునేవారిని అప్పుడప్పుడు ట్రాఫిక్ పోలీసులు అదిలించటం కనబడుతుంది. కానీ మెట్రో స్టేషన్ల దగ్గరుండే రెస్టారెంట్ల జోలికి ఎవరూ వెళ్లిన దాఖలా లేదు. ఇక దేశంలోని ఆరు లక్షల గ్రామాల్లో ఫుట్‌పాత్‌ల సదుపాయంగల ఊళ్లు కనీసం వందల సంఖ్యలోనైనా ఉంటాయా అన్నది సందేహమే. వాటి సంగతలావుంచి దేశ రాజధాని నగరంలో 44 శాతం రోడ్లకు ఫుట్‌పాత్‌లు లేవని ఆమధ్య ఢిల్లీ ఐఐటీ నివేదిక తెలిపింది. ఉన్నచోటైనా దాదాపు 28 శాతం మాత్రమే ఇండియన్ రోడ్ కాంగ్రెస్(ఐఆర్‌సీ) నిబంధనలకు అనుగుణమైనవని ఆ నివేదిక తేల్చిచెప్పింది.ఈ తీర్పు వెలువరించటానికి దారితీసిన కేసు విషాదకరమైనది. అయిదేళ్ల బాలుడిని అతని తండ్రి పాఠశాల సమీపంలో దించి వెళ్తుండగా హఠాత్తుగా వచ్చిన ట్యాంకర్ ఆ బాలుడిపైకి దూసుకెళ్లి ప్రాణాలు తీసింది. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వాలు కదిలితే ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. అయితే బాధాకరమైన విషయమేమంటే... ఈ హక్కు అమల్లోకి రావాలంటే పౌరులు నెరవేర్చాల్సిన విధులు చాలా ఉంటాయి. ఫలానాచోట ఫుట్‌పాత్ లేదని సంబంధిత అధికారికి లిఖితపూర్వక ఫిర్యాదు చేసి, ఈ తీర్పును ఉటంకించాలి. అటు తర్వాత దాని సంగతేమైందో కనుక్కోవాలి. అవసరమైతే ఆర్టీఐని ఆశ్రయించాలి. అటు తర్వాత ఫుట్‌పాత్ లేనిచోట పరిస్థితిని తెలిపే ఫొటోతో హైకోర్టులో పిల్ దాఖలు చేయాలి. అందులో తీర్పు వెలువడటానికి దీర్ఘకాలం వేచిచూడాలి. విద్యాహక్కు చట్టం, పనిచేసే హక్కు చట్టంవంటివి ఆచరణలో ఎలా నీరుగారుతున్నాయో కనబడుతూనే ఉంది. ఏ హక్కు అమలు కావాలన్నా పౌరులంతా ఒక్కటై ఉద్యమించటమే, ప్రభుత్వాలపై ఒత్తిళ్లు తీసుకురావటమే మార్గం.

## విశాఖ పరిశ్రమలపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి - ఫ్యాక్టరీలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించడంతో ఇద్దరు కార్మికులు లోపలే చిక్కుకుని సజీవదహనమయ్యారు. మరో ఇద్దరు గాయపడగా, వారిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన గురించి తెలియగానే పవన్ కల్యాణ్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## పద్మశ్రీ పురస్కారాలు అందుకున్న రాజేంద్రప్రసాద్, మురళీమోహన్

మొదటిపేజీ తరువాయి - దశాబ్దాలుగా వందలాది చిత్రాల్లో వైవిధ్యమైన నటనతో, హాస్యంతో కోట్లాది మంది తెలుగు ప్రేక్షకులను అలరించిన 'నటకిరీటి' రాజేంద్రప్రసాద్.. కళారంగానికి చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించారు.నటుడిగా, నిర్మాతగా 'జయభేరి' బ్యానర్‌పై అద్భుతమైన చిత్రాలు నిర్మించడమే కాకుండా, 'మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు మురళీమోహన్ కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మెట్రోపై కేంద్రమంత్రులతో చర్చలు ఫలప్రదం

మొదటిపేజీ తరువాయి - భవిష్యత్ కార్యాచరణ చేపట్టనుంది. కన్సల్టెంట్ అధ్యయనం సమయంలో సమన్వయానికి ప్రతినిధులుగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక అధికారి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ అధికారులు ఇద్దరు సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ వేగంగా సాగేందుకు కృషి చేస్తారు.హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణపై ఉన్న ఆటంకాలను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో వరుసగా రెండు రోజులు సమావేశమయ్యారు. తొలుత సోమవారం సాయంత్రం రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. ఇవాళ కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, అశ్వనీ వైష్ణవ్‌లతో కలిసి ఖట్టర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి, దాదాపు అరగంట పాటు పలు అంశాలపై చర్చించారు.హైదరాబాద్ నగరంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, మెట్రో రెండో దశ గురించి చర్చించినట్లు తెలుస్తోంది. సోమవారం రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలు కలిసిన సమయంలో సానుకూల స్పందన వచ్చింది. అంతేకాదు స్వయంగా రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ఖట్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇవాళ కలుస్తారని కూడా తెలియజేశారు.ఇవాల్టి ఖట్టర్ సమావేశంలో రైల్వే మంత్రి కూడా పాల్గొనడం శుభపరిణామంగా చెప్పొచ్చు. దిల్లీలో చోటు చేసుకున్న ఈ పరిణామాలను చూస్తుంటే రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి వివిధ శాఖల కేంద్రమంత్రులను కలవడంతో సానుకూల స్పందన వస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం ముంబయి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, అక్కడి నుంచి ఆదివారం దిల్లీ వెళ్లారు. నిన్న, ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి దిల్లీలో మకాం వేసి కేంద్రమంత్రులతో వరుసగా సమావేశమవుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర సహకారం కోరుతున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసిన సీఎం ప్రధానంగా మెట్రో విస్తరణ, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణ సదుపాయం, హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థ విస్తరణ, ఇతర అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయమని కోరుతూ తనకు రెండుసార్లు లేఖ రాశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎక్స్ వేదికగా తెలిపారు. గత రెండు రోజులుగా తాను దిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేశానన్నారు. సోమవారం అశ్వినీ వైష్ణవ్‌తో జరిగిన సమావేశం, కేంద్ర మంత్రి ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌లతో జరిగిన సంయుక్త సమావేశం అనుకూల వాతావరణంలో జరిగాయని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ ప్రతినిధిగా, తాను ఎల్లప్పుడూ తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణ పథకానికి పేరు సూచిస్తే లక్ష రివార్డ్

మొదటిపేజీ తరువాయి - ప్రాంతంలో లక్ష ఇళ్లను నిర్మించాలన్నది ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ భారీ ప్రాజెక్టుకు సముచితమైన పేరును నిర్ణయించే ప్రక్రియలో ప్రజలను భాగస్వాములను చేయాలని భావిస్తున్నట్లు హౌసింగ్ బోర్డ్ వైస్-ఛైర్మన్ గౌతమ్ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు తమ సూచనలను tghd.official అనే అధికారిక ఇన్‌స్టాగ్రామ్ పేజీ ద్వారా సమర్పించవచ్చు. పేర్లను పంపేందుకు 2026 జూన్ 28వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62కు పెంపు



మొదటిపేజీ తరువాయి - మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అనంతపురం, కడప జిల్లాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపు, బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది.కేబినెట్ ఆమోదం తెలిపిన అజెండాలో ఉన్న పలు కీలక ప్రాజెక్టులను పరిశీలిస్తే పరిశ్రమలు, తయారీ రంగంలో సుమారు రూ.22,000ల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. ఐటీ, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్ రూ.5300 కోట్లకు పైగా పెట్టుబడులను ఆమోదించింది. ఫుడ్ ప్రాసెసింగ్, పతంజలి, న్యూట్రిఫీడ్స్ రూ.586 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదేవిధంగా రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టుల ద్వారా వందల కోట్ల పెట్టుబడులు లభించాయి.అదేవిధంగా బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించింది. 10 ఎంజేపీ గురుకులాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిని ఎచ్చెర్ల(శ్రీకాకుళం), నక్కపల్లి(అనకాపల్లి), మాచర్ల (పల్నాడు), గిద్దలూరు(మార్కాపురం), గుంతకల్లు(అనంతపురం), రాయచోటి(అన్నమయ్య), పత్తికొండ, మంత్రాలయం (కర్నూలు), పెనుకొండ, కదిరి(శ్రీసత్యసాయి)లో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐదు బాలికలవి కాగా మరో ఐదు బాలురవి. అదేవిధంగా ఒక్కో గురుకులంలో 37 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచే ఇవి ప్రారంభం కానున్నాయి.అమరావతి ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ఒకటి, రెండో దశల కోసం సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లకు సంబంధించి 95 తాత్కాలిక పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం లభించింది. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల పరిధిని 15 కిలోమీటర్లకు హేతుబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకుంది. సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వెటరన్, ఫ్యామిలీ సీపీఎస్ కంట్రిబ్యూషన్‌పై కేబినెట్ స్పష్టత ఇచ్చింది. ఉద్యోగుల గ్రాట్యుటీ మేరకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను సర్కార్ పరిష్కరించింది. దీంతో రాష్ట్రంలోని 11,000ల మంది సీపీఎస్ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. జీఓఎమ్ నంబర్ 57 అమలుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై సచివాలయ సీపీఎస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపింది.కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం, ఉద్యోగులకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుందని ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ తెలిపారు. సీపీఎస్ నుంచి ఓపీఎస్‌లోకి మెమో 57 ప్రకారం 11,000ల మంది ఉద్యోగులకు మేలు జరగనుందని చెప్పారు. అదేవిధంగా ఉద్యోగులు పదవీ విరమణ వయసును 60 నుంచి 62 పెంచడం వల్ల తమ కల ఫలించిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల తరఫున సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వివరించారు. మరోవైపు కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులైజేషన్ సంబంధించి 8000ల మందికి ప్రక్రియ ప్రారంభమైందని వెల్లడించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 పెంచాలని కోరుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అంశాన్ని పరిశీలించాలని ప్రభుత్వాన్ని, విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు.

## అమరావతికి మేము వ్యతిరేకం కాదు



మొదటిపేజీ తరువాయి - ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల విమర్శలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. తాజాగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ... అమరావతి డెవలప్‌మెంట్, విద్యా-వైద్య రంగాల్లో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై విమర్శలు గుప్పించారు. అమరావతి అభివృద్ధికి తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ అక్కడ సాగుతున్న అవినీతిని మాత్రమే తాము ప్రశ్నిస్తున్నామని అన్నారు. మదనపల్లెలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గత జగన్ ప్రభుత్వ హయాంలో మదనపల్లెకు మంజూరైన ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కావాలనే అడ్డుకుందని మిథున్ రెడ్డి ఆరోపించారు. మెడికల్ కాలేజీలు పూర్తయితే పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుతుందని, కానీ దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక చంద్రబాబు ప్రభుత్వం జగన్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. మదనపల్లెను జిల్లాగా ప్రకటించడం తప్ప కూటమి ప్రభుత్వం వచ్చాక ఇక్కడ ఒక్క అడుగు కూడా అభివృద్ధి జరగలేదన్నారు.డీఎస్సీ పరీక్షలపై ఆయన స్పందిస్తూ... "మెరిట్ లిస్ట్‌లో మొదటి ర్యాంక్ సాధించిన అభ్యర్థిని అన్యాయంగా పక్కన పెట్టడంతోనే ఈ పరీక్షల లీకేజీ వ్యవహారం మొత్తం బయటపడింది. కష్టపడి చదివిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి, అడ్డదారుల్లో పోస్టులు అమ్ముకోవడం అత్యంత అప్రజాస్వామికం. దీనిపై తక్షణమే పూర్తి స్థాయి స్వతంత్ర విచారణ జరపాలి" అని డిమాండ్ చేశారు.మదనపల్లె టౌన్ బ్యాంక్‌లో పెద్ద ఎత్తున ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయని, దీనికి సంబంధించిన ఇన్‌సైడ్ సమాచారాన్ని స్వయంగా తెలుగుదేశం పార్టీ నేతలే తనకు అందించారని తెలిపారు. ఈ బ్యాంక్ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. అలాగే కూటమి పాలనలో రాష్ట్రంలోని మామిడి రైతులు దారుణంగా నష్టపోయారని, వారిని ఆదుకోవడంలో సర్కార్ ఫెయిల్ అయిందని విమర్శించారు.

## సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి - ౧

వ్యాఖ్యలను కూడా భారత్ తోసిపుచ్చింది. పాక్ అనుసరిస్తున్న విధానాలే పీఓకేలో ఆందోళనలకు కారణమని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.దశాబ్దాలుగా అక్కడి ప్రజలను ఆర్థికంగా పాకిస్థాన్ దోపిడీ చేయడంతో పాటు, పరిపాలనాపరమైన అణచివేతకు పాల్పడటం వల్లే ప్రజలు రోడ్లపైకి వస్తున్నారని జైస్వాల్ పేర్కొన్నారు. నిరసనలను అణచివేసేందుకు నిరాయుధులైన పౌరులపై ఆయుధాలను ప్రయోగించడం, తీవ్రమైన పోలీసు దౌర్జన్యాలకు పాల్పడటం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పాక్ రక్షణ మంత్రి ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని, అంతర్గత వైఫల్యాల నుంచి దృష్టి మరల్చే ప్రయత్నమేనని రణధీర్ జైస్వాల్ కొట్టిపారేశారు.మరోవైపు, పాకిస్థాన్ ప్రభుత్వం అక్కడి ప్రజలపై అమానుష చర్యలకు పాల్పడుతోందని విదేశాంగ శాఖ ఆరోపించింది. నిత్యావసర వస్తువులు, ఔషధాల సరఫరాను అడ్డుకోవడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, నిరాయుధ పౌరులపై ప్రాణాంతక బలప్రయోగం చేయడం వంటి చర్యలను తీవ్రంగా విమర్శించింది. అయితే, ఈ చర్యల కారణంగా ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారని జైస్వాల్ ఆరోపించారు.గత శనివారం పాకిస్థాన్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడిందని భావిస్తే, భారత్‌తో యుద్ధానికి వెనుకాడబోమని వ్యాఖ్యానించారు. భారత్ తమ నీటి వనరులను అడ్డుకునే చర్యలను వేగవంతం చేస్తోందని నిర్ధారణ అయితే సైనిక చర్యలను కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. చెనాబ్ నదిపై నీటి ప్రవాహాన్ని భారత్ నియంత్రిస్తోందని, అలాగే, నదీ ప్రవాహాలకు సంబంధించి ఎలాంటి సమాచారం పంచుకోవడం లేదని ఆరోపించారు.ఇదిలా ఉండగా, పశ్చిమాసియా పరిస్థితుల గురించి కూడా రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. "ఆంక్షలు, ఇతర ఇటీవలి పరిణామాల విషయానికి వస్తే, మేం పశ్చిమ ఆసియాకు సంబంధించిన అన్ని పరిణామాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. ఇంధన వనరుల విషయానికొస్తే, మా విధానం జాతీయ ప్రయోజనాలకే నిర్దేశించింది. 140 కోట్ల మంది ప్రజలకు సరసమైన ధరలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చూడటమే మా బాధ్యత. ఇటీవల, అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిన తర్వాత హార్ముజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు సజావుగా సాగుతున్నాయి. ఇటీవలి కాలంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)తో కూడా సంబంధాలు బలపడ్డాయి. ఇందులో రక్షణ భాగస్వామ్యం కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవలి కాలంలో రక్షణ భాగస్వామ్యం మరింత బలోపేతం అయ్యింది" అని రణధీర్ పేర్కొన్నారు.ఇక, ఖతార్‌లోని రస్ లఫాన్ పారిశ్రామిక నగరంలోని గ్యాస్‌క్షేత్రంలో జరిగిన పేలుడు ఘటనలో 12 మంది భారతీయులు మృతి చెందడంపై రణధీర్ జైస్వాల్ సంతాపం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు మిగతా దేశాలకు చెందినవారు కూడా చనిపోవడం విచారకరమన్నారు. అయితే, చనిపోయిన భారతీయులను గుర్తించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని, అలాగే, వారి మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడానికి స్థానిక అధికారులతో చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలతోనూ సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అయితే, గాయపడ్డవారిలో ఎంతమంది భారతీయులు ఉన్నారనేది ఇంకా స్పష్టంగా తెలియదని ఆయన చెప్పారు.

## ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షల సడలింపు.. భారత్‌కు భారీ ఊరట!

మొదటిపేజీ తరువాయి - అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ చమురు పరిశ్రమకు ఊహించని ఊరటనిస్తూ అమెరికా సంచలన నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌పై విధించిన కఠినమైన ఆంక్షలను తాత్కాలికంగా సడలిస్తూ 60 రోజుల మినహాయింపు ప్రకటించింది. ఆగస్టు 21 వరకు అమల్లో ఉండే ఈ నిర్ణయం ప్రకారం ఇరాన్ నుంచి ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల ఉత్పత్తి, అమ్మకం, రవాణా, దిగుమతులకు అనుమతి లభించింది. టెహరాన్‌తో విస్తృత శాంతి ఒప్పందం, అంతర్జాతీయ అణు తనిఖీలను తిరిగి ప్రారంభించే లక్ష్యంతో జరుగుతున్న చర్చల్లో భాగంగా అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. ఇది ఇరు దేశాల మధ్య నమ్మకాన్ని పెంచే చర్యగా భావిస్తున్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ముడి చమురు దిగుమతిదారుల్లో ఒకటైన భారత్‌కు ఈ పరిణామం వ్యూహాత్మకంగా ఎంతో మేలు చేయనుంది. తన మొత్తం చమురు అవసరాల్లో దాదాపు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడే భారత్, అంతర్జాతీయ ధరల ఒడిదొడుకులకు తీవ్రంగా ప్రభావితమవుతుంది. ముడి చమురు ధరల్లో ఏ చిన్న పెరుగుదలైనా దేశ దిగుమతి బిల్లు, ద్రవ్యోల్బణం, ఇంధన ధరలపై పెను ప్రభావాన్ని చూపుతుంది.గత నాలుగేళ్లలో భారత్ చమురు దిగుమతుల సరళిలో భారీ మార్పులు వచ్చాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత భారత్ రాయితీపై లభించే రష్యన్ ముడి చమురుకు అతిపెద్ద కొనుగోలుదారుగా అవతరించింది. ప్రస్తుతం మన దేశ మొత్తం దిగుమతుల్లో రష్యా వాటా దాదాపు 30-40 శాతంగా ఉంది. అదే సమయంలో సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ వంటి గల్ఫ్ దేశాలపై కూడా భారత్ అధికంగా ఆధారపడి ఉంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగిన ప్రతిసారీ, ఈ ఏకపక్ష ధోరణి వల్ల సరఫరాకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఇప్పుడు ఇరాన్ తిరిగి మార్కెట్లోకి వస్తే, భారత్‌కు మరో కీలకమైన, నమ్మకమైన చమురు వనరు అందుబాటులోకి వస్తుంది.2018లో అమెరికా ఆంక్షలను తిరిగి విధించక ముందు, ఇరాన్ భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారులలో ఒకటిగా ఉండేది. పోటీ ధర, అనుకూలమైన రుణ నిబంధనలు, తక్కువ రవాణా ఖర్చులు వంటి కారణాలతో భారత రిఫైనరీలు ఇరాన్ చమురుకు ప్రాధాన్యత ఇచ్చేవి. కానీ ఆంక్షల వల్ల ఇరాన్ నుంచి దిగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పుడు లభించిన ఈ తాత్కాలిక అవకాశంతో భారత రిఫైనరీలు, ఇరాన్ సరఫరాదారుల మధ్య మళ్లీ చర్చలు మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.ప్రస్తుత మినహాయింపు కేవలం 60 రోజులు మాత్రమే కావడంతో, భారత రిఫైనరీలు తక్షణమే భారీ కొనుగోళ్లకు సిద్ధపడకపోవచ్చు. దీర్ఘకాలిక స్పష్టత లభిస్తేనే వారు ఒప్పందాలు చేసుకుంటారు. అయితే, చర్చలు సఫలమైతే ఇరాన్ చమురు క్రమంగా మార్కెట్లోకి వస్తుందనే సంకేతాలు వెలువడ్డాయి. దీనివల్ల ప్రపంచ మార్కెట్లో చమురు సరఫరా పెరిగి ధరలు నియంత్రణలోకి వస్తాయి. భారత్ నేరుగా ఇరాన్ నుంచి కొనుగోలు చేయకపోయినా, ప్రపంచవ్యాప్తంగా ధరలు తగ్గితే అది మన దేశానికి పరోక్షంగా లాభమే.మరోవైపు హార్ముజ్ జలసంధి అంశం కూడా భారత్‌కు చాలా ముఖ్యం. మన దేశానికి వచ్చే చమురులో అత్యధిక భాగం ఈ జలసంధి ద్వారానే ప్రయాణిస్తుంది. అమెరికా-ఇరాన్ ఒప్పందంలో ఈ మార్గంలో నౌకల స్వేచ్ఛా రవాణాకు భరోసా లభించడం భారత్‌కు ఎంతో సానుకూల అంశం. ఇది కార్యరూపం దాల్చితే ఇరాన్ నుంచి చమురు దిగుమతులు పెరిగి, మన ఆర్థిక వ్యవస్థకు మేలు జరగడమే కాకుండా, ఇంధన ధరలు దిగివచ్చే అవకాశాలు కూడా మెరుగుపడతాయి.

## జులై 5 నుంచి నిరవధిక నిరాహార దీక్ష



మొదటిపేజీ తరువాయి - మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన సమాచార హక్కు (ఆర్టీఐ) నిబంధనల సవరణలను వెంటనే రద్దు చేయాలని సామాజిక కార్యకర్త అన్నా హజారే డిమాండ్ చేశారు. లేదంటే జులై 5 నుంచి అహ్మద్‌నగర్ జిల్లా రాలేగాన్ సిద్ధిలోని యాదవ్‌బాబా ఆలయం వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు.ఈ మేరకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖ రాసిన హజారే.. జూన్ 12న తీసుకొచ్చిన మహారాష్ట్ర ఆర్టీఐ రూల్స్--2026, సమాచార హక్కు చట్టం స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. కొత్త నిబంధనల వల్ల ఆర్టీఐ చట్టం లక్ష్యం నీరుగారి, ప్రజలకు సమాచారం అందడం మరింత కష్టమవుతుందని విమర్శించారు.ఆర్టీఐ దరఖాస్తుల ఫీజులను పెంచడాన్నీ హజారే తీవ్రంగా వ్యతిరేకించారు. 20 ఏళ్ల తర్వాత ఫీజులు పెంచితే, సమాచారం ఇవ్వకుండా ఆలస్యం చేసే అధికారులపై విధించే జరిమానాలను కూడా పెంచాలని సూచించారు. దరఖాస్తుదారులు గుర్తింపు పత్రాలు సమర్పించాల్సిన నిబంధన కూడా చట్టానికి విరుద్ధమని అన్నారు. ఇది సమాచారాన్ని కోరేవారి భద్రతకు ముప్పుగా మారుతుందని చెప్పారు.'ఒక దరఖాస్తులో ఒకే అంశం' అనే నిబంధన అనవసర భారమని, ఒకే అంశంపై మళ్లీ దరఖాస్తు చేస్తే దాన్ని తిరస్కరించే అవకాశం కల్పించడం వల్ల పూర్తి సమాచారం పొందే హక్కు దెబ్బతింటుందని హజారే అభిప్రాయపడ్డారు. ప్రజలకు స్వయంగా సమాచారం అందుబాటులో ఉంచాల్సిన ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యాలను సరిచేయకుండా, భారం మొత్తం ప్రజలపైనే మోపుతున్నారని విమర్శించారు.ప్రజాభిప్రాయం తీసుకోకుండా ఈ సవరణలను అమలు చేశారని ఆరోపించిన హజారే.. ప్రభుత్వం వెంటనే వాటిని ఉపసంహరించుకోకపోతే ప్రాణాలు పోయినా జులై 5 నుంచి దీక్ష ప్రారంభిస్తానని స్పష్టం చేశారు.

## ఏ స్కీమ్ తెచ్చినా.. దాని వెనుక స్కాం



మొదటిపేజీ తరువాయి - సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, "రేవంత్ రెడ్డి కన్నంతా మెట్రో భూముల మీదే పడింది. ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక ఒక స్కామ్ పక్కా ఉంటుంది" అని ఆరోపించారు.మెట్రో సమీపంలో 280 ఎకరాల విలువైన భూములు ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.30 వేల కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఈ భూములను తన అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుళ్లకు కట్టబెట్టడానికే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. దీని కోసం ప్రజలపై రూ.14 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు."కేసీఆర్ ప్రభుత్వం 72 కిలోమీటర్ల మెట్రోను బ్రహ్మాండంగా నిర్మించింది. ఎయిర్‌పోర్ట్ మెట్రో టెండర్లు కూడా పూర్తి చేసి, 2023 జూన్-జులైలోనే పనులు ప్రారంభించాల్సి ఉండగా, రేవంత్ రెడ్డి వచ్చి ఎయిర్‌పోర్ట్ మెట్రోను రద్దు చేశారు. ఇది తుగ్లక్ నిర్ణయం" అని కేటీఆర్ మండిపడ్డారు.ఎయిర్‌పోర్ట్ మెట్రో కొనసాగి ఉంటే ఈ పాటికి పూర్తి అయి ఉండేదని చెప్పారు. భూసేకరణ సమస్య కూడా లేకుండా, ఔటర్ రింగ్ రోడ్డును అనుసంధానం చేసి ట్రాఫిక్ సమస్యలు తగ్గించాలని ఆలోచన చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రస్తుతం కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారని, మళ్లీ మెట్రో పనులు ప్రారంభించాలంటే 2028లో కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చేయాల్సి ఉంటుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# మండలంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం





**కురిచేడు,జూన్23.అక్షర టైమ్స్ :** రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడడం వలన తక్కువ ఖర్చు తోటి నాణ్యమైన అధిక దిగుబడి సాధించడంతోపాటు నేల ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చునని మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. మంగళవారం కురిచేడు మండలంలోని భోదనం పాడు, గంగదోనకొండ, పడమర గంగవరం, పడమర వీరాయ పాలెం, కల్లూరు గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించడానికి ప్రత్యామ్నాయ ఎరువులైన జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు, పశువుల ఎరువులు , వానపాముల ఎరువులను వాడటం, భూసార పరీక్షలు చేయించుకొని, వాటి ఆధారంగా ఎరువులు వాడుకొన్నట్లైతే సాగు ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు. అలాగే, ఎల్ నినో ప్రభావం వలన రైతులు ఆరుతడి పంటలు, అంతర పంటలు మిశ్రమ పంటలు సాగు చేపట్టాలని తెలిపారు. అలాగే పిఎండిఎస్ వేయడం వలన కలుగు ప్రయోజనాలను గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం యూరియా మరియు డిఏపి ఏపీ ఏఐఎంఎస్ ఆన్లైన్ యాప్ ద్వారా మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు రైతు సేవా కేంద్రంలో సంప్రదించి రాబోయే కరీఫ్ సీజన్లో సాగు చేసేటటువంటి పంటలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులు కౌలు రైతులు, అసైన్మెంట్ ల్యాండ్స్ సాగు చేసేటటువంటి రైతుల వివరములు, దేవాదాయ భూములలో సాగు చేసేటటువంటి వివరములను కొత్తగా నమోదు చేసుకునే అవకాశం కూడా ఉందని తెలియజేశారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారిని బి. ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ద్వారా అమలవుతున్నటువంటి వివిధ పథకాల గురించి వివరించడం జరిగినది. అలాగే పండ్ల తోటలు ఉన్నటువంటి రైతులకి ఎలినినో ప్రభావం కి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. రవికాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు మల్లికార్జున్ నాయక్, సాయి చంద్ర కాంత్, రవీంద్ర, సునీత భాయ్, సుధాకర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇటీవల నమోదైన బాల కార్మికుల కేసులు ఎన్ని

## ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు





**ఒంగోలు,జూన్ 23.అక్షర టైమ్స్, ఏపీ బ్యూరో, షేక్.కరిముల్లా :** బాలల హక్కుల పరిరక్షణలో అధికారులంతా పూర్తి భాధ్యత వహించాలి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మెన్ వేటుకూరి ఏవియస్ సూర్య నారాయణ రాజు మరియు సభ్యుడు ఉండవల్లి గాంధీ బాబు తెలియజేశారు. ప్రకాశం జిల్లా, జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగాలు, కార్మిక శాఖ, విద్యా శాఖ, పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, బి.సి.వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, బాలలతో కలసి పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. నాగమణి ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ జరిగినది. జిల్లాల్లో ఇటీవల కాలంలో నమోదైన బాలకార్మిక కేసులు ఎన్ని, వీరికి ప్రభుత్వం అందిస్తున్న గ్రాంట్ పై ఎటువంటి చర్యలు చేపట్టారు, లబ్ది పొందిన వారి పూర్తి వివరాలపై కార్మిక శాఖాధికారులు నుండి ఆరా తీశారు. అలాగే ఈ జిల్లాలో గత రెండేళ్లుగా జరిగిన బాల్య వివాహాల కేసులు ఎన్ని నమోదు జరిగాయి. పోలీసులు ఎన్ని ఎఫ్ ఐ ఆర్ లు బుక్ చేశారు, బాండెడ్ లేబర్ లో ఎన్ని కేసులు నమోదు చేశారు, ఎంత మంది బాలికల ను తిరిగి బడి లో చేర్పించారు వారి వివరాలు, ఫాలో అప్ రిపోర్ట్స్, బాల్య వివాహాల చట్టంపై ఎన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టారో చర్చించారు. పోక్సో కేసులు యెన్ని నమోదు చేశారు, ఆయా కేసుల్లో జన్మించిన పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో ఎదురౌతున్న సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ, విద్యా శాఖల సమన్వాయంపై అధికారులుతో చర్చించారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో బాలల హక్కుల ఉల్లంఘనలు ఏ రూపంలో జరుగుతున్నాయి, విద్యా శాఖ, చైల్డ్ లైన్ విభాగం, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ఎలా వీటిని ఎలా అధిగమిస్తున్నారో కూలంకషంగా చర్చించారు, అలాగే మరిన్ని బాలల హక్కులు వారి సంక్షేమంపై ప్రభుత్వ శాఖల సహకారం, నిరాసక్తత వ్యక్తపరుస్తున్న అధికారుల వివరాలు సేకరించారు. అధికారులు తప్పనిసరిగా ఒకరికి ఒక్కరు సహకరించాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు. హాస్టల్ లో ఉండే విద్యార్థులకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ , ఆర్డబ్ల్యూఎస్ వాటర్ మరియు శానిటేషన్ మున్సిపల్ శాఖ సమన్వయంతో సహకరించుకొని సీజనల్ వ్యాధులు రాకుండా పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి అని తెలియజేశారు. అలాగే గిరిజన ప్రాంతాల్లోని వివిధ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న శుచి, సుభ్రతతో భోజనం అందుతున్న తీరు తెన్నులు, ప్రభుత్వం నుండి అందుతున్న సహాయ సహకారాలు, అధికారులు సమన్వయంపై చర్చించారు. పిఓసిఎస్ఓ కేసు నష్ట పరిహారంలో పోలీసు, వైద్యా ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, జుడిషియల్ అధికారులు భాధితులకు సత్వరం న్యాయం జరిగేలా అలాగే నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో తండ, గూడెం, గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులు,నాన్ టీచింగ్ ఉద్యోగుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బాలల హక్కులు గెలవాలి, వారి సంక్షేమం శత శాతం నెరవేరాలనే ఏకైక ధ్యేయంతో పాటు చర్చించిన వివిధ అంశాలతో ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నామని అన్నారు. రవాణా శాఖ ఆద్వర్యంలో ఎన్ని స్కూల్స్ బస్సులు కండిషన్ లో ఉన్నాయి. ఎన్ని పర్మిశాన్ లు ఇచ్చారు. వారి లైసెన్సు ఎప్పుడు రెన్యువల్ చేసియున్నారు. వివరములు రవాణా శాఖ అధికారుల నుండి అడిగి తెలుసుకొని ఉన్నారు. రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించే దిశగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పని చేస్తుందని చైర్మెన్ వేటుకూరి ఏవియస్ సూర్య నారాయణ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం. నాగమణి , జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి, సిడిపిఓలు, డిసిపిఓ పి. దినేష్ కుమార్, డిపిఓ సౌదర్య , జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి సునీత , సి డబ్ల్యూ సి వారు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణాషాపు నుంచి డేటా సెంటర్ వరకు సింగిల్ పోర్టల్ ద్వారా అనుమతులు

## ఇకపై ప్రతినెలా ప్రధాన ప్రాజెక్టుల భూమిపూజ, ప్రారంభోత్సవాలు ఉండాలి!

## 20లక్షల ఉద్యోగాల కల్పనపై లోకేష్ నేతృత్వంలో మంత్రుల బృందం సమావేశం





**అమరావతి,జూన్23.అక్షర టైమ్స్, ఏపీ బ్యూరో, షేక్.కరీముల్లా :** రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం, కిరాణా కొట్టు నుంచి డేటా సెంటర్ వరకు సింగిల్ పోర్టల్ ద్వారా అనుమతులు మంజూరు చేసే విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు మంత్రి లోకేష్ నేతృత్వంలో ఏర్పాటైన మంత్రుల బృందం సమావేశం ఉండవల్లి నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, టీజీ భరత్ (ఆన్ లైన్ ద్వారా) హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చిన 750 భారీ పరిశ్రమలు వివిధ దశల్లో ఉన్నాయి, ఇవి పూర్తిస్థాయిలో పట్టాలెక్కితే పెద్దఎత్తున రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి, సాధ్యమైనంత త్వరగా ఆయా పరిశ్రమలు గ్రౌండింగ్ అయ్యేలా పరిశ్రమల శాఖ, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు అధికారులు ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ప్రత్యేకశ్రద్ధ వహించాలని అన్నారు. పనులను వేగవంతంచేసి ప్రతినెలా ప్రాజెక్టుల భూమిపూజ, ప్రారంభోత్సవాలు ఉండేలా అధికారులు చొరవచూపాలని కోరారు.

### పరిశ్రమల ఆకర్షణకు పెద్దఎత్తున రోడ్ షోలకు ప్రణాళికలు

నవంబర్ లో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ నాటికి సాధ్యమైనంత గరిష్టంగా పరిశ్రమలు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సమ్మిట్ కి మించి ఈసారి పెద్దసంఖ్యలో రాష్ట్రానికి పరిశ్రమలను ఆకర్షించేలా విదేశాలతోపాటు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున రోడ్ షోల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. గత నెలరోజుల వ్యవధిలో 210 భారీ పరిశ్రమలు తర్వాత దశకు చేరుకున్నాయని అధికారులు చెప్పారు. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ కు సంబంధించిన 26 ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టుల పురోగతికి సంబంధించి ప్రతి 15 రోజులకోసారి కలెక్టర్లు, జిల్లాస్థాయి అధికారులతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సమీక్షించాలని మంత్రి లోకేష్ కోరారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన పవర్, వాటర్, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాలని సూచించారు. రాష్ట్రంలో భారీగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో వివిధ స్టేజిల్లో ఉన్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ పరిశ్రమలతో పాటు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటవుతున్న ఎంఎస్ఎంఈలను కూడా ఆన్ బోర్డు చేయాలని అన్నారు. త్వరలో భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో విశాఖపట్నంలో సాధ్యమైనంత ఎక్కువగా హోటల్ గదులు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ అధికారులకు సూచించారు.

### స్లరీ పైప్ లైన్ పై అధ్యయనం చేయండి

స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ మన ప్రభుత్వ ప్రత్యేకతలు, సులభతరమైన సర్వీస్ డెలివరీ అందించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో గార్మెంట్ పరిశ్రమలను ఆకర్షించడానికి చేపట్టాల్సిన చర్యలు, అందించాల్సిన ప్రోత్సాహకాలపై సమావేశంలో చర్చించారు. ఎంప్లాయ్ మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్స్ అందించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న టెక్స్ టైల్ పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ ఉత్పత్తి చేసుకునేందుకు ఏడాదిపాటు బ్యాంకింగ్ ఫెసిలిటీ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. అనకాపల్లి - విశాఖ - విజయనగరం జిల్లాలు స్టీల్ హబ్ గా ఆవిష్కృతమవుతున్న నేపథ్యంలో కొత్తగా రాష్ట్రానికి వచ్చేందుకు మరికొన్ని ఉక్కు పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయి, ఇందులో ప్రధానమైన ముడిసరుకు సరఫరా కోసం స్లరీ పైప్ లైన్ కావాలని ఆయా సంస్థలు కోరుతున్నాయి, దీనిపై అధికారులు అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేష్ సూచించారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, పంచాయితీరాజ్, రూరల్ డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో షన్మోహన్, స్కిల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ గణేష్ కుమార్, ఏపీఐఐసీ ఎండీ ఏఎస్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 25 నుండి కూటమి ప్రభుత్వ 2 ఏళ్ల పాలనపై ఇంటింటికి సంక్షేమం

## శాసనసభ్యులు కొండబాబు



**కాకినాడ,జూన్23.అక్షర టైమ్స్ :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం నినాదంతో ఈ నెల 25 వ తేదీ నుండి ఇంటింటికి సంక్షేమం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.సోమవారం శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికీ సంక్షేమం డోర్ టు డోర్ క్యాంపెయిన్ కరపత్రాన్ని శాసనసభ్యులు వనమాడి కొండబాబు మహాసేన రాజేష్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ముందుగా క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లడమే ఇంటింటికి సంక్షేమ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నెలకు రూ.4,000, రూ.6,000ం పెన్షన్లు తల్లికి వందనం ప్రతి విద్యార్థికి రూ.15,000, దీపం-2 పథకం ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేనేతకు ఊతం 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్ల సేవలో ఏటా రూ.15,000 ఆర్థిక సాయం, అన్నదాత సుఖీభవ ప్రతి రైతుకు ఏటా రూ. 20,000, ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు 269 క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం, 5 లక్షల ఇళ్ల పంపిణీ, మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణం, ఎన్టీఆర్ వైద్య సేవ పేదలకు ఉచిత వైద్యం, సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్షల కుటుంబాలకు ఆర్థిక సాయం, మత్స్యకారుల సేవలో ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమ పథకాల విజయాలను బూత్ స్థాయిలో ప్రజలకు వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, ఎండి ఖాన్, పలివెల రవి అనంత కుమార్, తాజుద్దీన్, పల్లా సురేష్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో టిప్పర్ లారీ నడిపిన డ్రైవర్‌కు 7 రోజుల జైలు శిక్ష-ఎస్సై లక్ష్మికాంతం



**ఏలేశ్వరం,జూన్23.అక్షర టైమ్స్ :** మద్యం మత్తులో టిప్పర్ లారీని ప్రమాదకరంగా నడిపి ఇతర వాహనదారులను భయాందోళనలకు గురి చేసిన డ్రైవర్‌కు ప్రత్తిపాడు కోర్టు 7 రోజుల జైలు శిక్ష విధించింది.ఎస్సై లక్ష్మీకాంతం తెలిపిన వివరాల ప్రకారం.. పెదశంకర్లపూడి నుంచి సామర్లకోట వైపు మెటల్ లోడుతో వెళ్తున్న ఏపీ-39-డబ్ల్యూఆర్-2009 టిప్పర్ లారీ డ్రైవర్ కసిరెడ్డి మూలయ్య (38) మద్యం సేవించి వాహనాన్ని నిర్లక్ష్యంగా నడుపుతున్నట్లు వాహనదారులు ఫిర్యాదు చేశారు.దీంతో ప్రత్తిపాడు పోలీసులు లారీతో పాటు డ్రైవర్‌ను స్టేషన్‌కు తరలించి మద్యం పరీక్ష నిర్వహించారు.పరీక్షలో అతను మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో సీఐ బిఎస్ అప్పారావు ఆదేశాలతో మోటారు వాహనాల చట్టంలోని 185వ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.మంగళవారం నిందితుడిని ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరచగా,కేసును విచారించిన న్యాయమూర్తి శారదామణి మద్యం మత్తులో వాహనం నడిపి ప్రజలకు ఇబ్బందులు కలిగించినందుకుబ మూలయ్యకు 7 రోజుల జైలు శిక్ష విధించారు.అనంతరం అతడిని ప్రత్తిపాడు సబ్‌జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మీకాంతం మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని,అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పల్స్ పోలియో పై అవగాహన కార్యక్రమం



**కురిచేడు,జూన్ 23.అక్షర టైమ్స్ :** ఐదు సంవత్సరాల లోపు పిల్లలు అందరికీ ఈ నెల 28 న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం లో పోలియో చుక్కలు వేయించాలని పి హెచ్ సీ వైద్యాధికారి డా.శివ కుమార్ కోరారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో పై కురిచేడు పిహెచ్ సి లో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. పి హెచ్ సీ పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏ ఎన్ ఎమ్ లు, సూపర్వైజర్లకు పల్స్ పోలియో పై అవగాహన కల్పించడం జరిగింది.

# ఈనెల 22 నుండి 27 వరకు రైతన్న మీకోసం వారోత్సవాలు





**దొనకొండ,జూన్ 23.అక్షర టైమ్స్ :** రైతన్న మీకోసం వారోత్సవాలు ఈనెల 22 నుండి 27 వరకు ప్రతి రైతు సేవా కేంద్ర పరిధిలో నిర్వహించబడతాయని మండల వ్యవసాయ అధికారి వి. బాలకృష్ణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రెండో రోజు అనగా 23 వ తేదీ రుద్ర సముద్రం, కొచ్చర్లకోట, మల్లంపేట గ్రామాల్లో రైతన్న- మీకోసం వారోత్సవాల్లో భాగంగా పాల్గొని ఏపీ - ఏఐఎంఎస్ విధానం ద్వారా యూరియా మరియు డిఏపి ఎరువుల విక్రయం కొనసాగు తుంది. కాబట్టి ప్రతి ఒక్క రైతు వేసే పంటలను ముందుగానే రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా పంట నమోదు చేసుకోగలరని దాని ద్వారా మాత్రమే శాస్త్రవేత్తలు సూచించిన ప్రకారం యూరియా మరియు డిఏపి ఎరువులు ఇవ్వబడునని తెలియజేశారు. ఈ సంవత్సరం ఏల్ నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని రైతులు తక్కువ నీటితో పండే పంటలను పండించుకోవాలని, కంది సాగు చేసే రైతులు అంతర్ పంటగా సజ్జ పంటను సాగు చేసుకోవాలని, వరికి ప్రత్యామ్నాయ పంటలుగా జొన్న, మొక్కజొన్న, సజ్జ వంటి పంటలు సాగు చేసుకోవాలని తెలియజేశారు. పచ్చిరొట్ట ఎరువులు అయినా జనుమ,జీలుగ, పిల్లి పెసర విత్తనములు 50% రాయితీతో ప్రభుత్వశీ అందజేస్తు ఒదని కావలసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. వెంకట్రావు , గ్రామ వ్యవసాయ సహాయకులు రవితేజ, మహమ్మద్ రఫీ, లాలూ నాయక్, విన్ని బాబు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గిద్దలూరు లో బీసీ బాలుర గురుకుల పాఠశాల మంజూరు చేయించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**గిద్దలూరు,జూన్ 23.అక్షర టైమ్స్ :** ఏపీ రాష్ట్ర కేబినెట్ సమావేశంలో గిద్దలూరు నియోజకవర్గానికి 50 కోట్ల రూపాయలతో బిసి బాలుర గురుకుల పాఠశాల మంజూరు కావడం పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. గిద్దలూరు నియోజకవర్గానికి బీసీ బాలుర గురుకుల పాఠశాల స్కూల్ మంజూరు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ పాఠశాల మంజూరుకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జానపద కళాకారుల ఎంపిక





**కాకినాడ,జూన్23.అక్షర టైమ్స్ :** తూర్పుగోదావరి జిల్లా స్థాయి జానపద కళాకారుల ఎంపిక కార్యక్రమం విక్రమ హాలు నందు ఉదయం 9 గం.నుండి సాయంత్రం 6గంటల వరకు జిల్లాలో ఉన్న 45 కళాబృందాల ద్వారా ఎంపిక కార్యక్రమం జరిగింది.రాజమహేంద్రవరం ఎంఎల్సి సోము వీర్రాజు వచ్చి జ్యోతి ప్రజ్వలన చేశారు.పర్యవేక్షణగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళాకారుల అధ్యక్షులు ఎల్ఆర్.కృష్ణబాబు మరియు కళారత్న హంస అవార్డ్ గ్రహీత గోర్రెల రామం అలాగే జడ్జిలు గా డి.ఉమాశంకర్(కాకినాడ),గొర్రెల కృష్ణమూర్తి,శిస్టు మధుసుధాన్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలను వివరించగల బుర్రకథ, హరికథ, జానపద గీతాలు, వీధి నాటిక, మ్యాజిక్ షో, పగటి వేషాలు, మిమిక్రీ, మొదలగు కళాకారులు ఇందులో పాల్గొని వారి ప్రదర్శనతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సూపర్ సిక్స్ పథకాల వివరాలు తెలిపినారు.ఒక్కో కళాబృందానికి పది నిమిషాలు మాత్రమేటైం.అలాగే తమ కళా ప్రదర్శనకు సంబంధించిన డ్రెస్ కోడ్ తో సహా వాయిద్యాలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కళాకారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సూచనలు, జిల్లా డిపిఆర్ఓ కి సలహా మేరకు, నిర్వహించడం జరిగింది.

# ఏలేశ్వరంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి




**ఏలేశ్వరం,జూన్23.అక్షర టైమ్స్ :** ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీపిడిపి (బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక), జీపిడిపి (గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక) 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామ,మండల స్థాయి అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన,ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికల తయారీ,నిధుల సమన్వయం, గ్రామీణ అభివృద్ధి అంశాలపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ,ఎంపీటీసీ సభ్యులు,మండల జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి సిహెచ్ఎస్ఎన్ రాజు,వ్యవసాయ అధికారి రాజేష్ ,పంచాయతీ అభివృద్ధి అధికారులు,డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి,
కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

# కత్తిపూడిలో ఎమ్మెల్యే సత్యప్రభ పర్యటన

**ఘన స్వాగతం పలికిన వెన్నా శివ , శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

**గ్రామంలో 2 చోట్ల అంబేద్కర్ కమ్యూనిటీ హాళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే**





**ఏలేశ్వరం,జూన్23.అక్షర టైమ్స్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామివారిని,అలాగే శ్రీ గోపాలకృష్ణ స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభకు రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో అర్చకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కోళ్లపారం సెంటర్ వద్ద స్వర్గీయ వరుపుల రాజా జ్ఞాపకార్థం వెన్నా శివ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు సొంత నిధులతో నూతనంగా నిర్మించిన డా.బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు.అలాగే ప్లాజా వద్ద డా బి ఆర్ అంబేద్కర్,బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించి నూతన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,పోలం చిన్నా,బద్ది రామారావు,ఈగల దేవుళ్లు,కేలంగి జన,పోసిన శ్రీను,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మీబాబు,కంచిబోయిన శ్రీను,రౌతు శివ,గాబు శివ,జ్యోతుల శివ,కొయ్యా రమణ, అలపు సత్తిబాబు,నందికోళ్ల హరీష్,మిర్యాల మానేశ్వరావు,దేశెట్టి శ్రీను,వల్లభశెట్టి మధు,పెనుపోతుల అబ్బులు తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 21, 22, 23 డివిజన్ల ప్రజలకు శుభవార్త

**దశాబ్దకాల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు**

**బ్రిటిష్ కాలం నాటి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ పనులను**

**పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం,జూన్23.అక్షర టైమ్స్ :** స్థానిక 21, 22, 23 డివిజన్ల ప్రజలు కొన్నేళ్లుగా ఎదుర్కొంటున్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపించే దిశగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. బ్రిటిష్ కాలంలో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలోని ప్రధాన మార్గం పూర్తిగా మూసుకుపోవడంతో మురుగునీరు నిల్వ ఉండటం, డ్రైనేజీలు పొంగిపొర్లడం, దుర్వాసన, దోమల సమస్యలు తలెత్తి గోదావరి ప్రాంతం ప్రాంతాలైన 21, 22, 23 స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నగర పాలక సంస్థ అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించి, ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొంది ంచారు. ఇందులో భాగంగా భూగర్భ డ్రైనేజీ మార్గాన్ని గుర్తించి, ఆధునిక యంత్రాల సహాయంతో డీసిల్టింగ్ పనులను చేపట్టించారు. దశాబ్దకాలంగా పేరుకుపోయిన మట్టి, వ్యర్థాలను తొలగిస్తూ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరించే పనులు ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం గోదావరి గట్టున జరుగుతున్న ఈ పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని తెలుసుకుని, నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో మురుగునీటి నిల్వ సమస్యలు పునరావృతం కాకుండా అవసరమైన శాశ్వత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే తమ లక్ష్యమన్నారు. బ్రిటిష్ కాలం నాటి డ్రైనేజీ వ్యవస్థ మూసుకుపోవడం వల్ల 21, 22, 23 డివిజన్ల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పూర్తిగా పరిష్కరిం చేందుకు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. గోదావరిలోకి నేరుగా కలుషిత జలాలు చేరకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం వల్ల మురుగునీటి ప్రవాహం మెరుగుపడి ప్రజారోగ్య సమస్యలు తగ్గుతాయని, పరిసరాలు పరిశు భ్రంగా మారుతాయని పేర్కొన్నారు. "మన వార్డులో - మన ఆదిరెడ్డి" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, ప్రతి సమస్యకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తున్నామన్నారు. నగర అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన విషయంలో రాజీ పడకుండా పని చేస్తున్నామని, ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, నగర పాలక సంస్థ ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాల అధికారులు ఆయన వెంట ఉన్నారు.

# ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కనిమా మసీదు అభివృద్ధికి రూ.15 లక్షలతో పనులు**

**ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం,జూన్23.అక్షర టైమ్స్ :** ముస్లిం మైనారిటీల సంక్షేమం, మతపరమైన ప్రదేశాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక నారాయణపురంలోని కనిమా మసీదు అభివృద్ధి కోసం తన భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.15 లక్షలు అందజేసి, ఆ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రముఖ మైనారిటీ నాయకులు మహ్మద్ అబ్దుల్లా (ఆపిల్), మసీదు కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. మతాలకు అతీతంగా ప్రతి వర్గం అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ముస్లిం సోదరుల ప్రార్థనలు, సామాజిక కార్యక్రమాలకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో నగరంలోని పలు మసీదుల అభివృద్ధికి సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే తాడితోట మసీదు వద్ద రూ.12 లక్షలతో షెడ్డు నిర్మాణం చేపట్టామని, 43వ డివిజన్‌లోని అయేషా మసీదు వద్ద రూ.15 లక్షలతో షెడ్డు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే 4వ డివిజన్‌లోని బిలాల్ మసీదు పునర్నిర్మాణానికి కూడా లక్ష ఆర్థిక సహాయం అందించినట్లు గుర్తు చేశారు. కనిమా మసీదు అభివృద్ధి పనులు పూర్తయితే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మతపరమైన ప్రదేశాల అభివృద్ధి, సామాజిక భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్రంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మాట్లాడుతూ మసీదు అభివృద్ధికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అందించిన సహకారం అభినందనీయమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను



నిలబెట్టుకుని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముస్లిం సమాజం అవసరాలను గుర్తించి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే వాసుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, వై శ్రీను, ఉప్పులూరి జానకి రామయ్య, జామి సత్యనారాయణ, సయ్యద్ అప్సరి, లిమ్రాభాష, మహబూబ్ జానీ, ఎస్ కే బషీర్, ఖాన్ భాయ్, జిలాని, మసీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మైనారిటీ నాయకులు, స్థానిక కూటమి నాయకులు, మసీదు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించిన బిజెపి నేతలు





**గోకవరం,జూన్23.అక్షర టైమ్స్ :** దివంగత భారతీయ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా గోకవరంలో ఆదివారం ఉదయం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాబన్న దొర సీనియర్ బిజెపి నాయకుడు ఉంగరాల అధివిష్ణు తదితరులు మాట్లాడుతూ భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్ కు అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తూ రాజ్యాంగంలో 370 అధికరణాన్ని పొందుపరిచారని దానివల్ల జమ్మూ కాశ్మీర్లో భారత జాతీయ పతాకాన్ని ఎగురువేయడం కానీ భారత రాజ్యాంగాన్ని గౌరవించడం కానీ చేయకుండా అక్కడ ఒక ప్రత్యేక దేశం లాగా ప్రత్యేక చట్టాలు అమలు చేస్తూ అది ఒక ఇస్లామిక్ దేశం గా భావిస్తూ అక్కడ పరిపాలన జరుగుతూ ఉండేది అని భారతదేశంలోనే జమ్మూ కాశ్మీర్లో హిందువులకు రక్షణ లేకుండా పోయిందని ,దానిని బిజెపి పూర్వ రూపమైన భారతీయ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఒక దేశంలో ఒకటే జాతీయ పతాకం ఉండాలని, ఒకటే రాజ్యాంగం ఉండాలని ,ఒకటే చట్టం ఉండాలని ,ఒక మతాన్ని బుజ్జగించడం కోసం ప్రత్యేక ప్రతిపత్తి పేరుతో భారత దేశ సర్వభౌమాధికారానికి వ్యతిరేకంగా ఆర్టికల్ 370 ఏర్పాటు చేశారని దేశ సార్వభౌమాధికారానికి అవరోధముగా నిలిచినటువంటి ఆర్టికల్ 370 ని రద్దు చేయాలని జమ్ము కాశ్మీర్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురువేయాలని జమ్ము కాశ్మీర్ భారత్లో అంతర్భాగమేనని దానికి ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వడం అంటే మన దేశ సార్వభౌమాధికారాన్ని ధిక్కరించడమేనని కనుక జమ్మూ కాశ్మీర్లో భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ సమగ్రతను పరిరక్షిస్తానని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జమ్మూ కాశ్మీర్ కు వెళ్లారని అక్కడి స్థానిక ప్రభుత్వం అన్యాయంగా అక్రమంగా ముఖర్జీని అరెస్టు చేసి జైల్లో పెట్టిందని ఆ జైలులోనే ఆయన మృతి చెందారని జమ్ము కాశ్మీర్ ప్రభుత్వమే ఆయనను హత్య చేసిందని ఆ విధంగా భారత దేశ సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ముఖర్జీ బలిదానం చేశారని,ఏ లక్ష్యం కోసమైతే ఆయన ఆత్మ బలిదానం చేశారో అటువంటి ఆర్టికల్ 370 రద్దు అనేటటువంటి లక్ష్యం నరేంద్ర మోడీ ప్రభుత్వం నెరవేర్చిందని ఆ మహనీయుని త్యాగం వృధా కాలేదని ఆయన లక్ష్యాన్ని నెరవేర్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డు మెంబర్ బత్తుల వెంకన్న బాబు, బిజెపి జిల్లా కార్యదర్శి కోనా వెంకట సురేష్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కౌలు రైతు విభాగ ప్రముఖ్ పిల్లా సత్యనారాయణ, తామర్ల రాంబాబు, ముప్పిడి నాగేశ్వరరావు, ముమ్మిడివరపు రామకృష్ణ, మామిడి వీర వెంకట సత్యనారాయణ, కటకం బూరయ్య, మామిడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ బలోపేతానికి చిర్రా రవీందర్ యాదవ్ పిలుపు

**మియాపూర్ సభలో కేటీఆర్‌కు ఘన సన్మానం**

**మియాపూర్,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** మియాపూర్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. టి. రామారావు (కేటీఆర్)కు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రముఖ ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా కేటీఆర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేక జ్ఞాపికను అందజేసి రవీందర్ యాదవ్ తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్‌పై అవగాహనను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని, నికార్సైన గులాబీ సైనికులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, కారు డ్రైవర్లు కూడా పార్టీ కార్యకర్తలేనని ఆయన స్పష్టం చేశారు.అనంతరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై చిర్రా రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా విశ్లేషించారు. తొలి నుంచి పార్టీ కోసం, తెలంగాణ ఉద్యమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న రవీందర్ యాదవ్.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండాను మరింత ఎత్తున ఎగురవేయడానికి శ్రేణులన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. కేటీఆర్ సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిలబడే నికార్సైన నాయకుడిగా రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా అందరి ప్రశంసలు అందుకున్నారు.



నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్యం కొరకు రూ.2,00,630 ఎల్‌ఓసి అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం,జూన్23.అక్షర టైమ్స్ :** గోకవరం మండలం కామరాజుపేట శివారు సూదికొండకు చెందిన సిరంశెట్టి భవాని ప్రసాద్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2,00,630 లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసి) ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం 22-06-2026న జారీ చేసిన ఎల్ ఓ సీ నెం.222936 ప్రకారం, రాజమహేంద్రవరం అపెక్స్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందేందుకు ఈ మొత్తాన్ని మంజూరు చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ ఎల్‌ఓసి మంజూరైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, పేదలకు వైద్యం అందుబాటులోకి తేవడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యవసర వైద్యం కోసం నన్ను సంప్రదిస్తే ముఖ్యమంత్రి గారి దగ్గర నుండి వైద్యం కోసం ముందస్తు నిధులు ఎల్వోసీ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్ కొత్తకొండ బాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, జిల్లా టిడిపి కార్యదర్శి చదరం చంటిబాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, టిడిపి యువనేత మైలవరపు రఘు తదితరులు పాల్గొన్నారు.

## రంపయర్రంపాలెం అగ్ని ప్రమాద బాధితుడికి కంబాల చేయూత

**పదివేలు ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం పంపిణీ**



**గోకవరం,జూన్23.అక్షర టైమ్స్ :** గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామం మెయిన్ సెంటర్ లో ఉన్న ఉంగరాల పుల్లయ్యకి చెందిన చికెన్ షాప్ (తాటాకుపాక) ప్రమాదశాస్తు గ్యాస్ లీకై సోమవారం కాలిపోయింది. ఈ విషయాన్ని గ్రామస్తుడు కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, స్థానిక బీజేపీ నాయకులు అమెరికాలో ఉన్న విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన బాధితులకు 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయం 25 కిలలో బియ్యం పంపిణీ చేయాలనీ, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నాయకులు రంపయర్రంపాలెం గ్రామంలోని బాధితుడి వద్దకు మంగళవారం వెళ్లి వారిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించి, కంబాల శ్రీనివాసరావు ప్రకటించిన 10 వేలు ఆర్థిక సహాయం 25 కిలో బియాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, బత్తుల నానాజీ, కాకర దుర్గారావు, సుభద్ర, సత్యవతి, కుమారి, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎండీ కార్యాలయం వద్ద ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



**గోకవరం,జూన్23.అక్షర టైమ్స్ :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) వేడుకలు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా జరిగాయి. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశ సమగ్రత, జాతీయ ఏకత్వం, ఒకే పరిపాలన విధానం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ అన్నారు. దేశ ఐక్యత కోసం ఆయన చేసిన త్యాగాలను, పోరాటాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, కందికట్ల మూర్తి, కేబుల్ రాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఆదం మణికంఠ, బాత్ ఆనంద్, పిల్లి హర్ష,కాకర దుర్గారావు, మహిపాల జయరాజు, నందూరి దుర్గరావు, చందు కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వార్డ్ ప్రతిరోజూ। మయూరి నగర్‌లో పౌర సమస్యలపై సమీక్ష



**శేర్లింగంపల్లి,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.ఈరన్న :** వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ మరియు ఇతర అధికారులతో కలిసి కూకట్‌పల్లి జోన్‌లోని మాధాపూర్ సర్కిల్ పరిధిలోని మయూరి నగర్ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నివాసితులు, కాలనీ ప్రతినిధులతో సమావేశమై పౌర సమస్యలు, మౌలిక వసతుల అవసరాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రధానంగా సర్వే నెం.172 వద్ద ఆస్తుల స్వాధీనం అనంతరం రోడ్డు విస్తరణ, ఇరుకైన రోడ్ల వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, కొత్త హాస్టల్ భవనాలకు అనుమతుల నియంత్రణ, వీధి కుక్కల నియంత్రణ చర్యలు, సీఆర్‌పీఎఫ్ పరిసరాల్లో నీటి నిల్వ ప్రాంతాల్లో దోమల నివారణ స్ప్రేయింగ్ వంటి అంశాలపై చర్చించారు.అదేవిధంగా సుభాష్ చంద్రబోస్ నగర్‌లో కేబుల్స్, పొడి చెత్త దహనాన్ని అరికట్టడం, మయూరి నగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న సీసీ, బీటీ శిథిలాల తొలగింపు, అలాగే మియాపూర్--గండిమైసమ్మ రోడ్డు మరియు డ్రెయిన్ పనులను అవసరమైన నిధులతో సహా హెచ్ఎండీఏ నుంచి కార్పొరేషన్‌కు అప్పగించే అంశంపై ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు కమిషనర్ సూచించారు.స్థానికులు తెలిపిన సమస్యలు, సూచనలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్.. సంబంధిత శాఖలు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేసి అన్ని సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



# బిఆర్ఎస్ పార్టీఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సింధు ఆదర్శ రెడ్డి






**పటాన్చెరువు,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్ :** కార్యకర్తల్లో ఉత్సాహం రాజకీయాల్లో నాయకుల ప్రస్థానం ఎంత ముఖ్యమో, వారిని నమ్ముకుని నిరంతరం శ్రమించే కార్యకర్తల బంధం కూడా అంతే ముఖ్యం. ఇదే స్ఫూర్తితో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన 'ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమం రాజకీయ వేదికలను దాటి, ఒక కుటుంబ వేడుకలా సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింధు ఆదర్శ రెడ్డి, పార్టీ పట్ల తన నిబద్ధతను చాటుకోవడమే కాకుండా, కార్యకర్తలకు భరోసానిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**ఆత్మీయ సమ్మేళనం: ఒక అనుబంధం**

ఆత్మీయ సమ్మేళనాలు కేవలం రాజకీయ సమీకరణాల కోసం నిర్వహించేవి కాదని, ఇవి నాయకుడు-కార్యకర్త మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే వేదికలని సింధు ఆదర్శ రెడ్డి అభిప్రాయపడ్డారు. పార్టీ కష్టసుఖాల్లో తోడుండే కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**సింధు ఆదర్శ రెడ్డి ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

**కార్యకర్తలే వెన్నెముక:** పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉండటానికి కార్యకర్తలు చేసే నిరంతర కృషిని ఆమె కొనియాడారు.

**పార్టీ సిద్ధాంతం:** తెలంగాణ అభివృద్ధిలో బిఆర్ఎస్ పాత్రను, పార్టీ అధినేత ఆశయాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పిలుపునిచ్చారు.

**ధైర్యం మరియు ఐక్యత:** ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా అధైర్యపడకుండా, అందరూ కలిసికట్టుగా ఉంటేనే పార్టీని మరింత ఎత్తుకు తీసుకెళ్లగలమని ఆమె దిశానిర్దేశం చేశారు.

**కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం**

సింధు ఆదర్శ రెడ్డి పాల్గొనడం వల్ల ఆత్మీయ సమ్మేళనంలో కొత్త జోష్ కనిపించింది. ప్రతి కార్యకర్తను పేరు పేరునా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న తీరు కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపింది. నాయకత్వం తమకు అండగా ఉందనే భావన కార్యకర్తల్లో కనిపించింది.రాజకీయాలు అంటే కేవలం గెలుపోటములు మాత్రమే కాదు, ప్రజలతో మరియు కార్యకర్తలతో ఏర్పరచుకునే మధురమైన బంధం అని సింధు ఆదర్శ రెడ్డి మరోసారి నిరూపించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడమే కాకుండా, భవిష్యత్తు కార్యాచరణకు బలమైన పునాదిని వేసింది.

# బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ యాదవ్ నియామకం

**శాలువాలతో సత్కరించిన బేరి రామచంద్ర యాదవ్, గొల్ల ప్రసాద్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.ఈరన్న :** బీసీ నాయకుడు సీనియర్ బిజెపి లీడర్ ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ ని బిజెపి ఓబీసీ జిల్లామోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు నియమించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానం చేసిన తెలంగాణ బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్ ప్రముఖ బీసీ సీనియర్ నాయకులు గొల్ల ప్రసాద్ యాదవ్. ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ బీసీ సీనియర్ నాయకులు బిజెపిలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియామకం జరిగినందున బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ సీనియర్ నాయకులు గొల్ల ప్రసాద్ యాదవ్, మధు, తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఇకముందు మంచి పదవులు పొంది బీసీ కులాలకు సేవ చేయాలని కేంద్ర ప్రభుత్వం బిజెపిఉంది కాబట్టి 132 బీసీ కులాలకు సామాజిక న్యాయపరంగా విద్యా ఉద్యోగం ఉపాధి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వృత్తుల ఫళంగా మరియు సబ్సిడీ లాంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్ర బీసీ కులాలకు ఎస్సీ ఎస్టీ కులాలకు న్యాయంగా సహాయం చేయాలని బేరి రామచంద్ర యాదవ్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ బీసీలు సహకరించాలని బిజెపి పార్టీ బీసీ ముఖ్యమంత్రి అని డిక్లేర్ కూడా చేసింది 50 శాతం పైన ఉన్న మనకు తప్పక న్యాయం జరుగుతుందని నా శక్తి కొలది కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా బీసీ కుల సంఘాల నాయకులకు ముఖ్య కార్యకర్తలకు గంగారంలోని భూమి బాంకేట్ ఫంక్షన్ హాల్ లో 24 జూన్ 2026 సాయంత్రం 6 గంటలకు సమావేశం చేసి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ని పిలిపించుకొని బీసీల సమస్యలు తెలియజేయడానికి నిశ్చయించుకోవడం జరిగింది. బీసీ కులాల సమస్యల గురించి అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బిజెపి అధ్యక్షుల వారికి పెద్దలకు మెమొరండం సమర్పించడానికి నిశ్చయించడం జరిగింది. అన్ని బీసీ కులాల సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సైబరాబాద్‌లో ట్రాఫిక్ విధులకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసుల మోహరింపు

**సీపీ డా"ఎం.రమేష్ ఐపీఎస్**





**శేరిలింగంపల్లి,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతను మరింత మెరుగుపరిచేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ట్రాఫిక్ విధుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా వారం రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 150 మంది గ్రేహౌండ్స్ పోలీసు సిబ్బందితో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ ఈరోజు కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సీపీ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి, శిక్షణలో వారు నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు:మర్యాదపూర్వక ప్రవర్తన: ట్రాఫిక్ విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు రోడ్లపై ప్రజలతో ఎంతో మర్యాదగా, సంస్కారవంతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.సమగ్ర శిక్షణ: వారం రోజుల పాటు నిర్వహించిన ఇండోర్, అవుట్‌డోర్ తరగతులలో సిబ్బందికి ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ ఇంజనీరింగ్, చట్టపరమైన అంశాలపై పూర్తి అవగాహన కల్పించినట్లు సీపీ తెలిపారు. హెల్మెట్ ధరించకపోవడం, లేన్ క్రమశిక్షణ తప్పడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఐటీ కారిడార్‌పై ప్రత్యేక దృష్టి: ఐటీ కారిడార్ పరిధిలో ట్రాఫిక్ ఒత్తిడి అత్యధికంగా ఉంటుందని, అక్కడ విధులు నిర్వహించేటప్పుడు సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాకాలం అప్రమత్తత: ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.ప్రమాదాల నివారణ - అవగాహన: రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు. విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సేవాభావంతో, బాధ్యతాయుతంగా పనిచేస్తూ పోలీసు శాఖ ప్రతిష్టను, ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచేలా సిబ్బంది తమ ప్రవర్తనతో నిరూపించుకోవాలని సీపీ డా. ఎం. రమేష్ సూచించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ సుధీంద్ర, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్, సీఏఆర్ ఉ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, ట్రాఫిక్ అడ్మిన్ ఏడీసీపీ నరేందర్ సహా పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్కూల్ ప్రహరీ గోడ కూలి గాయపడ్డ కూలీకి రూ.8 లక్షల ఆర్థిక సాయం

**బాధితుడికి అండగా నిలిచిన కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,మెట్టు కుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** నిర్మాణంలో ఉన్న పాఠశాల ప్రహరీ గోడ కూలి తీవ్రంగా గాయపడిన ఓ కూలీ కుటుంబానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మానవతా దృక్పథంతో భారీ ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.పటాన్‌చెరు నియోజకవర్గం ఇంద్రేశంలోని త్రివేణి టాలెంట్ స్కూల్‌లో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన ప్రహరీ గోడ ఒక్కసారిగా కూలిపడింది. ఈ ప్రమాదంలో శేరిలింగంపల్లి డివిజన్‌లోని దూబే కాలనీలో నివాసం ఉంటున్న చెన్నకేశవులు అనే కూలీపై గోడ పడటంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.

**బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శ**

ఈ ప్రమాద విషయం తెలిసిన వెంటనే శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌లు స్పందించారు. దూబే కాలనీలోని బాధితుడి నివాసానికి స్వయంగా వెళ్లి చెన్నకేశవులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తాము అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**రూ.8 లక్షల చెక్కు పంపిణీ**

బాధిత కుటుంబ పరిస్థితిని గమనించిన కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్‌లు మానవతా దృక్పథంతో స్పందించి, నష్టపరిహారంగా రూ.8,00,000 (ఎనిమిది లక్షల రూపాయల) ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో బాధితుడు చెన్నకేశవులుకు అందజేశారు. దాంతో పాటు ఆయనకు అయ్యే వైద్య ఖర్చులకు కూడా తాము అన్ని విధాలా సహాయం అందిస్తామని ప్రకటించారు."కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవడం మా బాధ్యత. ప్రజల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత.కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్

**కార్పొరేటర్లకు కృతజ్ఞతలు**

సకాలంలో స్పందించి భారీ ఆర్థిక సాయం అందించిన ప్రజాప్రతినిధులకు బాధితుడి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప్పరి సంఘం అధ్యక్షులు శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ఉప్పరి సంఘం అధ్యక్షులు వెంకటేష్, శేరిలింగంపల్లి సగర సంఘం సభ్యులు, మరియు బాధితుడి కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక్రిసాట్ కాలనీ సమస్యల పరిష్కారమే నా ప్రాధాన్యత

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**అమీన్‌పూర్,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్ :** బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇక్రిసాట్ ఫేజ్-1 కాలనీలో నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటించి, కాలనీ వాసులతో ముఖాముఖి సమావేశమయ్యారు.

**అధికారులకు ఆదేశాలు**

కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే, స్థానికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన సి.సి. రోడ్లు, అధ్వాన్నంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ మరియు మంచినీటి పైప్‌లైన్ కొరతను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "కాలనీ ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నాం. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ నిర్మాణాలకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలి" అని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**నెల రోజుల్లో పనుల ప్రారంభం**

వచ్చే నెల రోజుల్లోగా నిధులను మంజూరు చేయించి, పనులను పారదర్శకంగా, నాణ్యంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే, కాలనీ వాసుల చిరకాల కోరిక అయిన కమ్యూనిటీ హాల్ సమస్యను కూడా పరిష్కరిస్తామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ సురేష్, జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి, డీఈ వెంకట రమణ, డీజీఎం శివకుమార్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**కొండాపూర్,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** కొండాపూర్ 104 డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ షేక్ హమీద్ పటేల్ జన్మదిన వేడుకలు ఈరోజు ఘనంగా జరిగాయి. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, డివిజన్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ప్రజా నాయకుడు షేక్ హమీద్ పటేల్ పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.డివిజన్ కార్పొరేటర్‌గా సేవలందించిన కాలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన ఎల్లప్పుడూ ముందుండేవారని, అందరితో ఎంతో ఆప్యాయంగా ఉంటూ "బిగ్ బాస్" లాగా అందరినీ నడిపించే గొప్ప వ్యక్తిత్వం ఆయనదని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అక్షర టైమ్స్ ప్రతినిధి ఎం. ఈరన్న మరియు స్థానిక ప్రజలు ఆకాంక్షించారు.

# అయ్యప్ప సన్నిధిలో ప్రభాకర్ - భక్తి వెల్లువలో బ్రహ్మోత్సవాలు





**కాప్రా,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి గోపగాని పాండు :** ఈసీఐఎల్ కమలానగర్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం ప్రస్తుతం భక్తిరసంతో కళకళలాడుతోంది. 37వ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం, 26వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం విద్యుద్దీపాలు, పుష్పాలంకరణలతో సర్వాంగసుందరంగా ముస్తాబై భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ పవిత్ర వేడుకల్లో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ పాల్గొని అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.భక్తుల రద్దీ మధ్య కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చగా, అన్నదాన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవాలకు మరింత శోభను తీసుకొస్తున్నాయి. స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రభాకర్ ఆకాంక్షించారు.

# చొప్పకట్లపాలెం గ్రామంలో అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిని పట్టుకుని పోలీసులు కేసు నమోదు**

**ఎంతటి వారి పైన కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ రవి**




**బోనకల్,జూన్23.అక్షర టైమ్స్ :** బోనకల్ మండల పరిధిలో ఉన్న చొప్పకట్లపాలెం గ్రామ శివారులలో సోమవారం అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని పోలీసులకు సమాచారం ఇవ్వగా బోనకల్ ఎస్సై మాచినేని రవి ఆధ్వర్యంలో ఉదయం 3 గంటల సమయంలో రైడ్ చేయగా చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన తుపాకుల నరేష్ అనే వ్యక్తి తన యొక్క ట్రాక్టర్ పై ఇసుక అక్రమ రవాణా చేయుచుండగా అతనిని పట్టుకొని ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను ఘటనా స్థలంలోనే స్వాధీనం చేసుకుంటున్నారు. బోనకల్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. అంతేకాక, ఎటువంటి ప్రభుత్వానికి లేని ఇసుకను రవాణా చేసినట్లయితే అటువంటి వారి సమాచారాల్ని బోనకల్ పోలీస్లకు తెలుపగలరు.

# గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ యువకులపై కేసు నమోదు

**మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై మాచినేని రవి**




**బోనకల్,జూన్23.అక్షర టైమ్స్ :** గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు బోనకల్ ఎస్సై మాచినేని రవి తెలిపారు. ఈగిల్ ఫోర్స్ బృందంతో కలిసి బోనకల్ ఎస్సై రవి ఆధ్వర్యంలో మంగళ వారం మండలంలోని కలకోట గ్రామ సమీపంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా యంగల కార్తీక్, తోటపల్లి రాహుల్, తోటపల్లి చరణ్ శేఖర్ అలియాస్ టాగూర్ గంజాయి సేవించినట్లు గుర్తించినట్లు తెలిపారు.అనంతరం వారి మూత్ర నమూనాలను డ్రగ్ డిటెక్షన్ కిట్ల ద్వారా పరీక్షించగా టీఎచ్‌సీ పాజిటివ్‌గా వచ్చినట్లు వెల్లడించారు. దీంతో ముగ్గురు నిందితులపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాచినేని రవి మాట్లాడుతూ, మండల ప్రజలు మాదకద్రవ్యాల వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి సేవించడం లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి





**కావలి,జూన్23.అక్షర టైమ్స్ :** కావలి నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన పలు వివాహ, గంధపు నలుగు కార్యక్రమాల్లో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.జలదంకి మండలం అన్నవరం గ్రామంలో పూనూరు భాస్కర్ రెడ్డి, సుభాషిణి దంపతుల కుమారుడు సాయి రూపేష్ గంధపు నలుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే జలదంకిలో రామాల కొండారెడ్డి, లక్ష్మి దంపతుల కుమార్తె ఆశిత గంధపు నలుగు కార్యక్రమంలో పాల్గొని ఆమెకు ఆశీస్సులు అందించారు. కావలి పట్టణంలోని ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన కొండూరు వెంకట రవీందర్ రెడ్డి, సుజాత దంపతుల కుమారుడు కార్తీక్ రెడ్డి నలుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు. అదేవిధంగా బిట్రగుంటలో కూరపాటి మాధవరెడ్డి, భారతి దంపతుల కుమార్తె కావ్యశ్రీ గంధపు నలుగు కార్యక్రమంలో పాల్గొని నూతన వధువుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికి, కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బీరంగూడలో జలదిగ్బంధంలో 'నవ్య ప్రైడ్' అపార్ట్‌మెంట్

### పర్యవేక్షించిన మాణిక్ యాదవ్





**బీరంగూడ,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్ :** రాత్రి కురిసిన భారీ వర్షాల ధాటికి బీరంగూడ డివిజన్ పరిధిలోని నవ్య ప్రైడ్ అపార్ట్‌మెంట్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**నీట మునిగిన వాహనాలు.. ఆందోళనలో నివాసితులు**

అపార్ట్‌మెంట్ సెల్లార్ పూర్తిగా నీటితో నిండిపోవడంతో, అక్కడ పార్క్ చేసిన 20కి పైగా ద్విచక్ర వాహనాలు, పలువురు నివాసితుల కార్లు నీటిలో చిక్కుకుపోయాయి. తమ వాహనాలు పాడవుతాయని ఆందోళన చెందిన అపార్ట్‌మెంట్ వాసులు, ఒక్కసారిగా వచ్చిన వరద నీటితో ఏం చేయాలో తోచక తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

**సంఘటనా స్థలానికి చేరుకున్న మాణిక్ యాదవ్**

ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో పేరుకుపోయిన నీటిని పరిశీలించిన ఆయన, సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. పరిస్థితిని అంచనా వేసి, మోటార్ల సహాయంతో నీటిని బయటకు పంపే ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

**అపార్ట్‌మెంట్ వాసులకు భరోసా**

ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ మాట్లాడుతూ.. "ప్రకృతి వైపరీత్యం వల్ల అపార్ట్‌మెంట్ వాసులు ఇబ్బందులకు గురికావడం బాధాకరం. ఎవరూ ఆందోళన చెందవద్దు, సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. త్వరలోనే పరిస్థితిని అదుపులోకి తెస్తాం" అని బాధితులకు భరోసా కల్పించారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నివాసితులకు అందుబాటులో ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

# సిగాచీ బాధితులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలి

### ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల నిరసన




**పటాన్చెరు,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్ :** సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదం జరిగి ఏడాది పూర్తవుతున్నా, బాధితులకు ఇంకా పూర్తిస్థాయి నష్టపరిహారం అందకపోవడంపై పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇస్నాపూర్ కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదర్శ్ రెడ్డి (బీఆర్ఎస్ ఇంచార్జ్), గడీల శ్రీకాంత్ గౌడ్ (మాజీ జడ్పీటీసీ), శ్రీకాంత్ యాదవ్ (ఇస్నాపూర్ చైర్మన్) ప్రభుత్వ తీరును తప్పుబట్టారు.అందని పరిహారం: ప్రమాదం జరిగిన సమయంలో ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం హామీ ఏడాది గడిచినా అమలు కాలేదని, కేవలం రూ.25 లక్షలు మాత్రమే అందాయని నేతలు ఆరోపించారు.స్పష్టత లేని వైఖరి: పరిహారం చెల్లింపుల విషయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఇస్తున్న వివరాల్లో స్పష్టత లేదని, ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి బాధితులకు రావాల్సిన మిగిలిన మొత్తాన్ని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.న్యాయం కోసం పోరాటం: ప్రమాదానికి కారకులైన వారిని శిక్షించడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని, దోషులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.

**జూన్ 30న సంస్మరణ సభ**

మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు, ప్రమాద బాధితులకు సంఘీభావంగా జూన్ 30న 'సంస్మరణ సభ' నిర్వహిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ సభలో మృతిచెందిన కార్మికులకు నివాళులర్పించడంతో పాటు, బాధిత కుటుంబాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వారం రోజుల్లో పూర్తి పరిహారం చెల్లించకపోతే బాధితులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఇస్నాపూర్ కౌన్సిలర్లు మరియు బాధిత కుటుంబాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికి ఓటు -- ఓటరు జాబితాతో బలమైన ప్రజాస్వామ్యం

### సౌత్ కమలానగర్‌లో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ అవగాహన సదస్సు విజయవంతం









**కాప్రా,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి గోపగాని పాండు :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సౌత్ కమలానగర్ సీనియర్ సిటిజన్స్ భవన్‌లో నిర్వహించిన అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. సౌత్ కమలానగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, అలాగే చిరునామా మార్పులు, పేరు సవరణలు వంటి అంశాలను సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ద్వంద్వ ఓట్లు, అనర్హుల పేర్లు, మరణించిన వారి పేర్లు తొలగించడం ద్వారా ఓటరు జాబితాను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరాన్ని వివరించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే ఖచ్చితమైన ఓటరు జాబితా ఉండాలని, అందుకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సౌత్ కమలానగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సి.ఎన్. రావు, కార్యదర్శి జి.వి. నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశాన్ని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు హేమలత సమన్వయం చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, వృద్ధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అంబటి వెంకటాచలం, జి.వి.ఎన్. రావు, తుమ్మల సంధ్యారెడ్డి, సోమేష్ నాయుడు, రాజు యాదవ్, ఉమా శ్రీధర్, రాధిక రెడ్డి, మల్కా రమాదేవి, గిరి గౌడ్, దొంతుల ప్రభాకర్, ఏనుగు రాజిరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, నాగపురి నవీన్, తుమ్మల నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా "ప్రతి అర్హుడికి ఓటు -- పరిశుభ్రమైన ఓటరు జాబితా -- బలమైన ప్రజాస్వామ్యం" అనే నినాదంతో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ బజ్జూరి రమణా రెడ్డి

**బోనకల్,జూన్23.అక్షర టైమ్స్ :** జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో భాగంగా ఈరోజు బోనకల్ మండల ఇరిగేషన్ సబ్ డివిజన్లో ఇరిగేషన్ బోన కల్ మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో బోనకల్ సబ్ డివిజన్ పరిధిలోగల ఇరిగేషన్ ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా నాయకులకు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలియజేయడం జరిగినది ఇందులో సిబ్బందికి రావలసిన పెండింగ్ బిల్స్ అయినటువంటి మెడికల్ బిల్లులు, రవాణా భత్యపు బిల్లులు, ఫీల్డ్ సిబ్బంది అయినా లస్కర్లకు ఇవ్వవలసిన సైకిల్ అలవెన్సును రద్దు చేయడం దాని స్థానంలో బైక్ అలవెన్స్ ఇస్తానని ఇవ్వకపోవడం మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత ఆరు నెలల నుండి శాలరీలు రాకపోవడతో వారు ఉద్యోగ నిర్వహణ, కుటుంబ పోషణ చాలా ఇబ్బందికరంగా ఉందని జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకునీ రావడం జరిగినది సిబ్బంది సమస్యలు సావధానంగా విన్న జిల్లా నాయకత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగ స్తుల శాలరీలు వచ్చే నెలలో పడే అవకాశం ఉన్నందున వేచి చూద్దామని లేనియెడల రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ పై ఒత్తిడి తెచ్చే విధంగా మనకు అండగా ఉన్నటువంటి జిల్లా టీఎన్జీవో నాయకత్వ దృష్టికి మరియు రాష్ట్ర టి జేఈఏవిసి రాష్ట్ర నాయకత్వ దృష్టికి తీసుకు వెళ్దామని అదేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ముగ్గురు మంత్రులలో మన జిల్లా వారు అయినందున వారిని కూడా కలిసి మన సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేద్దామని ఈ సమావేశంలో తెలియ చేయడంతో సిబ్బంది అందరూ కూడా హర్షధ్వానాల మధ్య అంగీకరించి ఇక ముందు జరగబోయే ప్రతి కార్యక్రమంలో కూడా మేము మీ వెంటే ఉంటామని అందరం సంఘటితంగా పోరాడుదాం అని ఈ సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ సబ్ డివిజన్లో పనిచేస్తున్న సిబ్బంది వారి ఉద్యోగ నిర్వహణలో వారి యొక్కపై అధికారులు అయినా డిఈఈ తమ్మవరపు వెంకటేశ్వర్లు మరియు ఏఈఈ లు అయిన సామ్రాజ్, కొండలరావు, శ్రావణి ఉద్యోగ నిర్వహణలో ఎంతో ప్రోత్సహిస్తూ మాకు అన్ని రకాల అండదండలు అందజేస్తున్నారని, అధికారులము, చిన్న స్థాయి సిబ్బంది అనే భేదభావం లేకుండా అందరం ఒక కుటుంబం వలె ఈ సబ్ డివిజన్లో కలిసి మెలిసి పనిచేస్తున్నామని ఈ సిబ్బంది అందరూ కూడా అధికారులను కొని ఆడారు. ఈ మాటలకు జిల్లా నాయకులు విస్తు పోయారు వారి యొక్క అధికారులకు కూడా యూనియన్ జిల్లా నాయకత్వం సైతం అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి సోమపొంగు శ్రీనివాస్ కోశాధికారి ఈశ్వర్ అసోసియేట్ ప్రెసిడెంట్ సురేష్ జిల్లా ఆఫీస్ ఇన్చార్జి సూరిబాబు మరియు మండల నాయకులు కృష్ణ, మదర్, నవీన్ కుమార్, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# పొదలకూరులో హనుమజ్జయంతి అనంతర ఉత్సవాలు

### పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**పొదలకూరు,జూన్23.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆనంద్ :** పొదలకూరు పట్టణంలోని మారుతీనగర్‌లో వెలసి ఉన్న శ్రీ వీర అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి అనంతర వారోత్సవాలను మంగళవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.గత దశాబ్ద కాలంగా హనుమజ్జయంతి అనంతరం వరుసగా 13 మంగళవారాలు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించడం ఆలయ సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆరవ మంగళవారం ఉత్సవాలను పొదలకూరు మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పుష్పార్చనలు, ఆకు పూజలు నిర్వహించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, అర్చకులు వేణు కుమార్ స్వాములు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది.ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు అన్నదానంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. సేవా సంఘం సభ్యులు స్వయంగా భక్తులకు సేవలందించడం విశేషంగా నిలిచింది.సాయంత్రం నిర్వహించిన స్వామివారి గ్రామోత్సవం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యుద్దీపాల అలంకరణల మధ్య స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లగా భక్తులు జై శ్రీరాం, జై హనుమాన్ నినాదాలతో మారుమోగించారు.మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు మరింత శోభ తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మియాపూర్ పరిధిలో జోనల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

### నీటి నిలుపుదల సమస్యలకు తక్షణ పరిష్కారం



**మియాపూర్,జూన్23.అక్షర టైమ్స్:-ప్రతినిధి ఎం.ఈరన్న :** వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మియాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ విస్తృతంగా పర్యటించారు. సర్కిల్ పరిధిలోని జేపీఎన్ నగర్, చందానగర్ మెయిన్ రోడ్, గంగారం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద రోడ్లపై నిలిచిన వర్షపు నీటి ప్రదేశాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు.

**తక్షణ చర్యలు - సులువైన రాకపోకలు**

తనిఖీల్లో భాగంగా జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టారు. రోడ్లపై పేరుకుపోయిన వర్షపు నీటిని యుద్ధప్రాతిపదికన తొలగించారు. దీనితో వాహన దారులు, కాలినడకన వెళ్లే ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా మున్సిపల్ యంత్రాంగం తగిన సౌకర్యం కల్పించింది."వర్షాల వల్ల నగర ప్రజలకు, వాహనదారులకు వచ్చే ఎలాంటి సమస్యలనైనా వెంటనే పరిష్కరించేందుకు వీలుగా నిరంతర పర్యవేక్షణ, క్షేత్రస్థాయి తనిఖీలు కొనసాగిస్తున్నారని నారాయణ్ అమిత్, ఐఏఎస్ (జోనల్ కమిషనర్) ఈ క్షేత్రస్థాయి తనిఖీ కార్యక్రమాల్లో స్థానిక ఉప కమిషనర్ (డిప్యూటీ కమిషనర్)తో పాటు సర్కిల్‌కు చెందిన పలువురు మున్సిపల్ ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువలపై కబ్జా - రైతులపై కక్ష..

### హాలహర్విలో ఎల్ఎల్‌సి కాలువపై రాజకీయ దందా..

### కాలువ నీళ్లు కాజేస్తూ రైతుల హక్కులపై దాడి.

### బీవీ కాలనీలో పట్టాల దందా.?

### నీరు ఎక్కడ మళ్లింది.?

### హక్కుల కోసం రైతుల పోరాటం తప్పదా.?

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆరోపన



**ఎమ్మిగనూరు/రూరల్,జూన్ 23.అక్షర టైమ్స్ :** హాలహర్వి ఘటన ఒక గ్రామానికి పరిమితం కాదు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాగునీటి పాలన, గ్రామీణ అసమానతలు, అధికార దుర్వినియోగం పై ఒక ప్రతిబింబం. రైతులకు నీటిని అందరూ సమానంగా పంచుకోమని చెప్పాల్సింది పోయి కొందరు నాయకులు అధికార వ్యామోహంతో ఇక్కడ నీటిని కాజేస్తున్నారు. దీంతో రైతు బతికితేనే గ్రామం బతుకుతుంది అన్నది పెద్దల మాట. అటువంటిది నీటిని కాజేస్తే రైతుల భూములు బీడు పట్టి ఎడారి అయితే, కాలువలే శవపేటికలు అవుతాయని స్పష్టంగా కనబడుతుంది. ఇటువంటి తరుణంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని హాలహర్వి గ్రామంలో వెలుగుచూస్తున్న సాగునీటి వివాదం, సాధారణ గ్రామ స్థాయి గొడవను దాటి, రాజకీయ ప్రభావం, అధికార దుర్వినియోగం, వ్యవస్థల వైఫల్యం అనే మూడు ప్రధాన కోణాల్లో చర్చకు దారి తీస్తోంది. రైతుల జీవనాధారమైన ఎల్ఎల్‌సి కాలువ నీటిని కొందరు నాయకులు అక్రమంగా మళ్లిస్తూ చిన్న, సన్నకారు రైతుల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆరోపించారు.

**కాలువ ఒకటే... హక్కులు వేరు ఎందుకు.?**

హాలహర్వి గ్రామంలో సర్వే నంబర్ 452 పరిధిలోని పిల్ల కాలువ ద్వారా తరతరాలుగా సాగు కొనసాగుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఇది కేవలం నీటి మార్గం కాదు, గ్రామంలోని అనేక కుటుంబాల ఆర్థిక భరోసా. అయితే ఇటీవల కాలువ పూడికతో నిండిపోవడంతో రైతులే స్వచ్ఛందంగా శుభ్రం చేయించగా, అదే చర్యను కొందరు నాయకులు వివాదంగా మలచడం అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా ఇలాంటి కాలువల సంరక్షణ బాధ్యత ఇరిగేషన్ శాఖదే. అయినా రైతులే ముందుకు వచ్చి శుభ్రం చేయాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యాన్ని సూచిస్తుంది.

**రైతుల హక్కులపై దోపిడి..**

ఎల్.ఎల్.సి కాలువలు, చెరువుల నుంచి అక్రమంగా నీటిని మళ్లించి కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత భూములకు వినియోగించుకుంటున్నారని, దాదాపు 45 ఎకరాలకు పైగా సాగు చేస్తున్నారనే ఆరోపణలు గ్రామంలో వినిపిస్తున్నాయి. చిన్న రైతులు నీటి కోసం ఎదురుచూస్తుండగా, ప్రభావశీలులు ప్రజల నీటిని స్వంత ఆస్తిలా వాడుకోవడం రైతు సమాజానికి ద్రోహం చేయడమే.

**పేదల హక్కులపై వ్యాపారమా.?**

పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలను కొందరు నాయకులు అక్రమంగా దోచుకొని, ఒక్కో పట్టాకు రూ.30 వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు గ్రామంలో సంచలనం సృష్టిస్తున్నాయి. వందల పట్టాలలో ముప్పావు వంతు అక్రమంగా దోపిడికి గురైనట్లు సమాచారం. అయితే ఒక్కో పట్టాకు రూ.30 వేల వరకు వసూలు చేసి, పేదల భూములను వ్యాపారంగా మార్చిన

వైనం. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇది కేవలం స్థానిక అవినీతి కాకుండా, వెల్ఫేర్ పథకాల అమలు లోపాలపై పెద్ద ప్రశ్న. పేదల కోసం ఇచ్చిన భూములు వ్యాపార వస్తువులుగా మారితే, ప్రభుత్వ నమ్మకంపై దెబ్బగా అద్దం పడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

**రక్షకులా - లేక రాజకీయ ఒత్తిళ్లకు పరికరమా.?**

సివిల్ స్వభావం ఉన్న వివాదంలో పోలీసులు పక్షపాతంగా వ్యవహరించారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇంత అన్యాయం జరుగుతున్న మా పైనే పోలీసులకు ఫిర్యాదు చేయడం విడ్డూరమని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులు మండి పడ్డారు. సివిల్ స్వభావం కలిగిన ఈ వివాదంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉండగా, మాపైనే ఒత్తిడి తీసుకురావడం భాధాకరమన్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన వ్యవస్థే రైతులను భయపెట్టడం దురదృష్టకరమని అన్నారు. చట్టం అమలు చేయాల్సిన సంస్థలపై ఇలాంటి ఆరోపణలు రావడం ప్రజాస్వామ్యానికి ప్రమాదపు సంకేతం. నిష్పక్షపాత దర్యాప్తు లేకపోతే ప్రజల నమ్మకం సన్నగిల్లుతుంది.

**రైతుల హక్కుల కోసం పోరాటం తప్పదా.?**

ఈ వ్యవహారంపై వెంటనే సమగ్ర విచారణ జరిపి భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు, మానవ హక్కుల కమిషన్, విజిలెన్స్ సంస్థలను ఆశ్రయించి చట్టపరమైన పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.మరీ ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# తుంగభద్ర ప్రాజెక్టు కొత్తగేట్లతో ముస్తాబు

కర్ణాటకాంధ్ర జీవనాడి తుంగభద్ర ప్రాజెక్టు కొత్తగేట్లతో ముస్తాబైంది. మూడు రాష్ట్రాల ప్రజల సాగు, తాగు అవసరాలను తీర్చుతున్న జలాశయానికి 33 నూతన క్రస్ట్ గేట్లు బిగించే ప్రక్రియ పూర్తయింది. ఈ నెల 25న తుంగభద్ర నూతన గేట్ల ప్రారంభోత్సవానికి కర్ణాటక, ఏపీ ముఖ్యమంత్రులు డీకే శివకుమార్, చంద్రబాబు తరలిరానున్నారు.కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ బహుళార్థక సాధక ప్రాజెక్టు తుంగభద్ర జలాశయానికి నూతన గేట్లు బిగించడంతో కొత్త రూపు సంతరించుకుంది. కర్ణాటకలోని బళ్లారి, విజయనగర, కొప్పళ, రాయచూరు జిల్లాలు ఉమ్మడి ఏపీలో అనంతపురం, కర్నూలు, కడప, మహబూబ్‌నగర్ జిల్లాల వాసులకు తాగునీరు, సాగునీరు అందిస్తోంది. కర్ణాటకాంధ్ర జీవనాడిగా పేరొందిన ఈ ప్రాజెక్టు నిర్మించి 73 ఏళ్లు పూర్తయ్యాయి. ఏడాది కిందట జలాశయం 19వ గేటు కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన చెందారు.అనంతరం దానికి నిపుణుల సహాయంతో స్టాప్‌లాగ్ గేట్ బిగించి నీటి వృథాను ఆపారు. తర్వాత కాలంలో నిపుణుల బృందం సూచన మేరకు 33 పాత క్రస్ట్ గేట్లను తొలగించి కొత్త వాటిని అమర్చారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తికావడంతో ఈ ప్రాంత కర్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 25న కర్ణాటక, ఏపీ ముఖ్యమంత్రులు డీకే శివకుమార్, చంద్రబాబు చేతుల మీదుగా మునిరాబాద్ వద్ద గేట్లను లాంఛనంగా ప్రారంభించనున్నారు.విజయనగర జిల్లా హొసపేటె సమీపంలోని మల్లాపుర వద్ద తుంగభద్ర జలాశయానికి 1945 ఫిబ్రవరి 28న పునాది రాయి పడింది. ఈ జలాశయం నిర్మాణానికి మల్లాపుర చుట్టుపక్కల గ్రామాల్లోని 54 వేల 452 మందిని వేర్వేరు ప్రాంతాలకు తరలించారు. మొత్తం 86 వేల 293 ఎకరాలను సేకరించారు. జలాశయం నిర్మాణంలో 12 వేల మంది, కాలువల నిర్మాణానికి 38 వేల మంది కలిపి మొత్తం 50 వేల మంది కార్మికులు శ్రమించారు. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కూడా జలాశయ నిర్మాణాన్ని పరిశీలించారు. 1953లో తుంగభద్ర జలాశయాన్ని ప్రారంభించారు. 73 ఏళ్లు గడిచినా నేటికీ ఎక్కడా పగుళ్లు, లీకులు రాలేదు.తుంగభద్ర జలాశయం ఎడమ వైపున లెఫ్ట్ బ్యాంక్ మెయిన్ కెనాల్‌ను నిర్మించారు. ఇది 204 కిలో మీటర్ల దూరం వెళ్తూ, కొప్పళ, రాయచూరు జిల్లాలకు సాగు, తాగునీటిని అందిస్తోంది. ఈ కాలువ సామర్థ్యం 4 వేల 100 క్యూసెక్కులు. దీని కింద 2 లక్షల 43 వేల 900 హెక్టార్ల ఆయకట్టు సాగులోకి వచ్చింది. కుడివైపున కుడి ఎగువ కాలువ సున్నా కిలోమీటర్ల నుంచి ఏపీలోని అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ వరకు 105.43 కిలో మీటర్ల మేర ఉంటుంది. ఈ కాలువ సామర్థ్యం 4 వేల క్యూసెక్కులు.కర్ణాటకలో 80 వేల 908 హెక్టార్లు, ఏపీలో 76 వేల 937 హెక్టార్ల ఆయకట్టు దీని కింద సాగులోకి వస్తుంది. కుడి దిగువ కాలువ సున్నా కిలో మీటర్ల నుంచి కర్నూలు జిల్లా సరిహద్దు వరకు 250 కిలో మీటర్ల వరకు ఉంటుంది. ఆ తర్వాత కర్నూలు-కడప కాలువగా ఆ జిల్లాల్లో సాగు, తాగునీటిని అందిస్తోంది. దీని కింద కర్ణాటకలో 37 వేల 503 హెక్టార్లు, ఆంధ్రప్రదేశ్‌లో 63 వేల 522 హెక్టార్ల ఆయకట్టు సాగులో ఉంది. మొత్తంగా జలాశయం పరిధిలోకి కర్ణాటకలో 9 లక్షల 26 వేల 824 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్‌లో 7 లక్షల 20 వేల 54 ఎకరాలు, తెలంగాణలో 87 వేల ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉంది.తుంగభద్ర జలాశయానికి పడమటి కనుమల్లో కురిసే వర్షాలే ఆధారం. ఏడాదిలో మొత్తం 230 టీఎంసీల వరద నీరు ఈ ప్రాజెక్టుకు వస్తుందని అంచనా. ఈ వరద నీటిలో కర్ణాటక 138.99 టీఎంసీలు, ఉమ్మడి ఏపీ 73.01 టీఎంసీలు కలిపి మొత్తం 212 టీఎంసీలు ఉపయోగించు కోవచ్చు. 18 టీఎంసీలు ఆవిరి, వృథా కింద లెక్కగట్టారు. తుంగభద్ర జలాశయం సామర్థ్యం 16 వందల 33 అడుగులు, 133 టీఎంసీలు. అయితే ప్రస్తుతం 104 టీఎంసీలకు సామర్థ్యం పడిపోయింది. సుమారు 29 టీఎంసీల పరిధి మేర పూడిక పేరుకుపోయింది.

# టాటా ఎలక్ట్రానిక్స్‌పై సైబర్ దాడి. సంబంధించిన 2 లక్షల ఫైళ్లు లీక్

టాటా గ్రూప్‌నకు చెందిన ప్రముఖ సంస్థ 'టాటా ఎలక్ట్రానిక్స్' తమ కొన్ని కంప్యూటర్ సిస్టమ్‌లలో కొన్ని వారాల క్రితం ఒక సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనను (డేటా లీక్) గుర్తించినట్లు సోమవారం అధికారికంగా వెల్లడించింది. ఈ భద్రతా లోపం గురించి తెలియగానే తాము తక్షణమే స్పందన ప్రోటోకాల్‌లను అమలు చేశామని, దీనివల్ల కంపెనీ వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడలేదని సంస్థ స్పష్టం చేసింది. అయితే భద్రతా పరిశోధకులు రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపిన వివరాల ప్రకారం.. 'వరల్డ్ లీక్స్' అనే అంతర్జాతీయ ర్యాన్సమ్‌వేర్ హ్యాకర్ల గ్రూప్ ఈ సైబర్ దాడికి పాల్పడి, దాదాపు 630 గిగాబైట్లకు పైగా పరిమాణం ఉన్న 2 లక్షల కంటే ఎక్కువ ఫైళ్లను డార్క్ వెబ్‌లో బహిరంగంగా పోస్ట్ చేసింది. లీక్ అయిన ఈ సున్నితమైన డేటాబేస్‌లో ప్రపంచ దిగ్గజ టెక్ సంస్థ 'యాపిల్' , ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ 'టెస్లా'కు సంబంధించిన అత్యంత రహస్య డిజైన్లు, తయారీ స్పెసిఫికేషన్లు ఉన్నట్లు ఆరోపణలు వస్తుండటంతో యాపిల్ సంస్థ ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణను ప్రారంభించింది. డార్క్ వెబ్‌లో లీక్ అయిన ఈ భారీ డేటాబేస్‌ను పరిశీలించిన భారతీయ సైబర్‌సెక్యూరిటీ పరిశోధకుడు రాజశేఖర్ రాజహరియా , మరో నిపుణుడు రాకేష్ కృష్ణన్ దీనిపై కీలక విషయాలను వెల్లడించారు. ఈ డేటా కనీసం జూన్ 10 నుంచే డార్క్ వెబ్‌లో అందుబాటులో ఉందని, అందులో కంపెనీ అంతర్గత ఇమెయిళ్లు, సుదీర్ఘ కాలపు ఈవెంట్ లాగ్‌లతో పాటు విదేశీ సిబ్బందితో సహా ఉద్యోగుల పాస్‌పోర్ట్‌ల కాపీలు కూడా ఉన్నాయని వారు తెలిపారు. సైబర్ మోసానికి గురయ్యారా? మీ డబ్బును తిరిగి పొందడానికి ఈ 'గోల్డెన్ అవర్' మంత్రం పాటించండి! ముఖ్యంగా యాపిల్ సంస్థకు చెందిన ఫైళ్లను వెతకగా అందులో వంటి రహస్య కోడ్‌లతో కూడిన 181 ఫైళ్లు, ఫోల్డర్లు బయటపడ్డాయి. అలాగే తమిళనాడులో యాపిల్ ఐఫోన్ల ప్రధాన అసెంబ్లీ ప్లాంట్ ఉన్న 'హోసూర్' ప్రాంతానికి సంబంధించిన 33 ఫైళ్లు, ఫోల్డర్లు కూడా ఈ లీక్‌లో ఉండటం గమనార్హం. ప్రస్తుతం భారతదేశంలో తయారవుతున్న మొత్తం




యాపిల్ ఐఫోన్‌లలో మూడింట ఒక వంతు (1/3) భాగం టాటా ఎలక్ట్రానిక్స్ ద్వారానే ఉత్పత్తి అవుతుండగా, మిగిలిన భాగాన్ని ఫాక్స్‌కాన్ సంస్థ తయారు చేస్తోంది. ఈ డేటా ఉల్లంఘన తీవ్రతను బట్టి గత వారమే టాటా సంస్థ తన ఐఫోన్ అసెంబ్లీ విభాగంలోని కొంతమంది ఉద్యోగులను అప్రమత్తం చేసినట్లు సమాచారం. యాపిల్‌తో పాటు ప్రముఖ ఈవీ దిగ్గజం టెస్లాకు సంబంధించిన విడిభాగాలను కూడా టాటా తయారు చేస్తున్న నేపథ్యంలో, ఆ సంస్థకు చెందిన కొన్ని అత్యంత రహస్య పత్రాలు కూడా ఈ లీక్‌లో బయటపడ్డాయి. డేటాబేస్‌లో లభించిన "చీఎ36 ఛార్జ్‌పోర్ట్ కంట్రోలర్ - నార్త్ అమెరికా" అనే ఫోల్డర్‌లో టెస్లా మోడల్ యొక్క అప్‌గ్రేడ్ వెర్షన్‌కు ఉన్నట్లు గుర్తించారు. దీనితో పాటు టెస్లాకు చెందిన 2023 నాటి మరొక పత్రానికి "ట్రేడ్ సీక్రెట్" అని పేరు పెట్టబడి ఉందని, అందులో కంపెనీకి చెందిన అత్యంత ప్రతిష్టాత్మక 'ప్రాజెక్ట్ హైలాండ్' కు సంబంధించిన కొన్ని రహస్య డ్రాయింగ్‌లు కూడా బయటపడ్డాయని పరిశోధకులు స్పష్టం చేశారు. ఈ ఫైళ్లలో యాపిల్, టెస్లా సంస్థలకు చెందిన యాజమాన్య , వాణిజ్య రహస్యాలు ఉన్నట్లు స్పష్టమవుతున్నప్పటికీ, రాయిటర్స్ సంస్థ ఈ ఫైళ్ల ప్రామాణికతను స్వతంత్రంగా తక్షణమే ధృవీకరించలేకపోయింది. ఈ సైబర్ ఉల్లంఘన , విమోచన క్రయధనం డిమాండ్‌లపై అటు టాటా ఎలక్ట్రానిక్స్ కానీ, ఇటు యాపిల్ సంస్థ కానీ అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయడానికి నిరాకరించాయి.

# బెంగళూరు వాసులకు షాక్ భారీగా పెరగనున్న బస్సు ఛార్జీలు..!



కర్ణాటక ఆర్టీసీ బస్సు ఛార్జీలు భారీగా పెంచే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. బస్సు ఛార్జీలు పెంచాలని.. ఇందుకు సంబంధించి ఆమోదం కోరుతూ రాష్ట్రంలోని నాలుగు రవాణా సంస్థలు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఇందులో బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ 44 శాతం, కర్ణాటక స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ 33 శాతం ఛార్జీలు పెంచాలని ప్రతిపాదనలు పంపాయి. డీజిల్ ధరలు పెరగడంతో పాటు ఖర్చులు పెరుగుతున్నాయి. దీంతో ట్రాన్స్ పోర్ట్ సంస్థలపై ఆర్థిక భారం పడుతుంది. ఆర్థిక భారం నుంచి సంస్థ బయట పడాలంటే బస్సు ఛార్జీల పెంచడమే మార్గమని రవాణా సంస్థలు చెబుతున్నాయి. ఆర్టీసీ బస్ టికెట్ ధరలు పెంచకపోతే ప్రభుత్వ రవాణా రంగంపై భారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి పథకం వల్ల ప్రజా రవాణాపై భారం పడుతుందని చెబుతున్నారు. శక్తి పథకం కింద కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారు. దీని వల్ల సంస్థలకు వచ్చే బకాయిలు పెరిగాయి. ప్రతిపాదనలు తన దృష్టికి వచ్చాయని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. దీనిపై తుది నిర్ణయం తీసుకునే ముందు సమగ్ర నివేదికను కోరినట్లు వివరించారు. ఇంధన వ్యత్యాసాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ మార్కెట్ డీజిల్ ధరలు, రవాణా సంస్థల డిపోలోని డీజిల్ ధరల మధ్య తేడా ఉందన్నారు. అయితే బస్సు ఛార్జీల పెంపు వల్ల ప్రజలు ఇబ్బంది పడొద్దని పేర్కొన్నారు. గతంలో డీజిల్ ధరలు పెరిగినప్పుడల్లా ఛార్జీల పెంపు ఉండేదని.. ఇప్పుడు ఈ విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని.. ప్రజా రవాణా ఉపయోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన సూచనలు సీఎం గుర్తు చేశారు. రవాణా సంస్థల ప్రతిపాదనలకు ప్రభుత్వం అంగీకరిస్తుందా లేదా చూడాలి. మరోవైపు తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. కాగా హైదరాబాద్ లో సిటీ బస్సుల ఛార్జీలను కొద్ది నెలల కింద పెంచిన సంగతి తెలిసిందే. ఉచిత ప్రయాణం వల్ల ప్రయోజనం ఉందదని పలువురు చెబుతున్నారు. కొంత మంది ఉచితం కదా అని ఇష్టమొచ్చినట్లు బస్సుల్లో తిరుగుతున్నారని.. దీని వల్ల సాధారణ ప్రజానీకం బస్సుల్లో నిలుచుని వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీనికి బదులుగా మహిళలకు కొంత రాయితీ ఇస్తే సరిపోతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కంపెనీ అమ్మి ఉద్యోగులను కోటీశ్వరులను చేసిన యజమాని

ఒక్కొక్కరికి రూ.4 కోట్లు చెల్లింపు.. సాధారణంగా ఉద్యోగులకు తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటాయి కార్పొరేట్ కంపెనీలు. కొన్ని కంపెనీలకు ఉద్యోగుల కన్నా ఆదాయాల మీద దృష్టి ఎక్కువ ఉంటుంది. ఎలాంటి మానవత్వం లేకుండా ఉద్యోగాల నుంచి తొలగిస్తారు. ఎలాంటి నిర్ణయం అయినా తీసుకుంటారు. అయితే కొన్ని కంపెనీలు ఉద్యోగులకు ప్రాధాన్యం ఇస్తాయి. అందుకే ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు, బోనస్ లు ఇస్తుంటారు. కానీ ఓ కంపెనీ మాత్రం ఉద్యోగులకు భారీగా డబ్బులు ఇస్తోంది. కంపెనీ అమ్మగా వచ్చిన డబ్బును ఉద్యోగులకు పంచింది. అమెరికాలోని లూసియానాకు చెందిన విద్యుత్ పరికరాల సంస్థ అయిన ఫైబర్ బాండ్‌ను 1.7 బిలియన్ డాలర్లకు విక్రయించారు. ఈ ఒప్పందం ద్వారా 540 మంది ఉద్యోగులకు మొత్తం 240 మిలియన్ డాలర్లు అందేలా మాజీ యజమాని గ్రాహం వాకర్ కృషి చేశారు. కంపెనీలో వాటాలు లేనప్పటికీ ఉద్యోగులు దాదాపు 443000 డాలర్లు అందుకుంటున్నారు. ఫైబర్ బాండ్ ను పవర్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఈటన్ 1.7 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. భారత కరెన్సీ ప్రకారం ఈ డీల్ విలువ రూ.16,045 కోట్లు. ఇందులో ఉద్యోగులకు రూ. 2,265 కోట్లు చెల్లించనున్నారు. ఈ మేరకు గ్రాహం వాకర్ కొనుగోలు చేసిన కంపెనీకి షరతు విధించారు. ఈ బోనస్ డబ్బులను జూన్ నుంచి ఉద్యోగులకు చెల్లిస్తున్నారు. ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులు మాత్రమే ఈ బోనస్ కు అర్హులు. అయితే 65 ఏళ్లు పైబడిన ఉద్యోగులకు మినహాయింపు ఉంది. అయితే బోనస్ ప్రకటన వచ్చినప్పుడు ఉద్యోగులు ఎవరు దీన్ని నమ్మలేదు. కంపెనీ ప్రకటనతో 540 మంది కోటీశ్వరులు అయ్యారు. కాగా.. ఫైబర్‌బాండ్‌ను 1982లో వాకర్ తండ్రి క్లాడ్ వాకర్ స్థాపించారు. ఈ కంపెనీ ప్రారంభంలో టెలిఫోన్, విద్యుత్ పరికరాల కోసం ఉపయోగించే నిర్మాణాలను



తయారు చేసేది. అయితే ఈ ఫ్యాక్టరీలో 1998లో అగ్నిప్రమాదం జరిగింది. అదే కాకుండా డాట్ కామ్ పతనం, ఆర్థిక మందగమనంతో కంపెనీ ఆర్థిక పరిస్థితులు దిగజారాయి. ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితికి చేరుకుంది. కష్ట సమయంలో ఉద్యోగుల సంఖ్య 900 నుంచి 320కి పడిపోయింది. కంపెనీ కష్టకాలంలో ఉన్నా ఉద్యోగులకు క్రమం తప్పకుండా జీతాలు చెల్లించింది. ఆ తర్వాత కంపెనీ డేటా సెంటర్లు, ఏఐ డిమాండ్ కంపెనీని బిలియన్ డాలర్ల ఒప్పందం వైపు నడిపించింది. మిలియన్లు పెట్టుబడి పెట్టిన తర్వాత కంపెనీ తలరాత మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మౌలిక సదుపాయాలు, ఎల్ఎన్జీ ఎగుమతి ప్రాజెక్టుల పెరుగుదలతో కంపెనీ భారీగా లాభపడింది. ఐదేళ్లలో ఫైబర్‌బాండ్ అమ్మకాలు దాదాపు 400% పెరిగాయి. అప్పటి నుంచి ఈ కంపెనీ పెద్ద కంపెనీలు దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే ఈ కంపెనీకి భారీగా చెల్లించి ఈటన్ కంపెనీ కొనుగోలు చేసింది.

# అమెరికాకు భారీ షాకిచ్చిన చైనా

**ఏకంగా 46 టాప్ కంపెనీలు బ్లాక్ లిస్ట్‌లోకి.. కారణం ఏంటంటే..**



అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం మరోసారి తీవ్ర రూపం దాల్చింది. చైనా సైన్యానికి సాంకేతిక, ఇతర రంగాలలో సహకరిస్తున్నాయనే తీవ్రమైన ఆరోపణలతో ఇటీవల అమెరికా ప్రభుత్వం 80 చైనీస్ కంపెనీలను ఎగుమతుల బ్లాక్‌లిస్ట్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. వాషింగ్టన్ తీసుకున్న ఈ నిర్ణయానికి అంతే గట్టిగా ప్రతీకారం తీర్చుకుంటూ, చైనా ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా 46 అమెరికన్ కంపెనీలపై కఠినమైన నిషేధాజ్ఞలు విధించడం గ్లోబల్ మార్కెట్‌లో సంచలనం రేగింది. ముఖ్యంగా అమెరికాకు చెందిన రక్షణ రంగాలు, కీలకమైన ఖనిజాల మైనింగ్ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలను లక్ష్యంగా చేసుకుని బీజింగ్ ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. తన దేశ జాతీయ భద్రతను కాపాడుకోవడమే ఏకైక లక్ష్యంగా ఈ కొత్త ఎగుమతి నియంత్రణలను విధిస్తున్నట్లు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. అమెరికా రక్షణ విభాగంతో నేరుగా ఒప్పందాలు కలిగి ఉండి, మిలిటరీ వాహనాలను తయారు చేసే ప్రముఖ సంస్థ 'ఓష్‌కోష్ డిఫెన్స్' , ఏవియాక్స్ వంటి 10 అగ్రశ్రేణి యూఎస్ కంపెనీలపై చైనా ఎగుమతి ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగించింది. వాషింగ్టన్ ఏకపక్షంగా తీసుకున్న 'చైనీస్ మిలిటరీ ఎంటర్‌ప్రైజ్ లిస్ట్' నిర్ణయానికి ఇది ముఖాముఖి కౌంటర్ అని బీజింగ్ స్పష్టం చేసింది. ఈ ఆంక్షలతోనే ఆగకుండా చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ మరింత దూకుడును ప్రదర్శిస్తూ, తమ ప్రభుత్వ ఏజెన్సీలు ఏవీ కూడా సదరు 46 అమెరికన్ కంపెనీల నుండి ఎలాంటి వస్తువులను లేదా సాంకేతిక ఉత్పత్తులను కొనుగోలు చేయకూడదని అత్యంత కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రభుత్వ కొనుగోళ్ల నిషేధిత జాబితాలో అమెరికాకు చెందిన లాక్‌హీడ్ మార్టిన్, రేథియాన్, బోయింగ్ రక్షణ విభాగాలు వంటి అంతర్జాతీయ రక్షణ రంగ దిగ్గజ సంస్థలు ఉండటం గమనార్హం. సోమవారం నుంచే ఈ కొత్త నిషేధాజ్ఞలు అధికారికంగా అమలులోకి వచ్చాయి. అయితే, చైనా భూభాగంలో అమెరికా పెట్టుబడులతో నడుస్తున్న కొన్ని స్థానిక కంపెనీలకు మాత్రం ఈ కొనుగోలు ఆంక్షల నుండి తాత్కాలికంగా మినహాయింపు ఇచ్చారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షాల హెచ్చరిక

**ఐటీ ఉద్యోగులు జాగ్రత్త, ట్రాఫిక్ కష్టాలు తప్పవా**



హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నగరాన్ని వానలు ముంచెత్తనున్నాయి. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో దీని ప్రభావం ఎక్కువగా ఉండనుంది. ఉదయం ఆఫీసులకు వెళ్లే సమయంలో ట్రాఫిక్ కష్టాలు, నీరు నిలిచిపోయే ముప్పు పొంచి ఉంది. కాబట్టి, ప్రయాణానికి ముందే సురక్షితమైన రూట్లను ప్లాన్ చేసుకోవడం మంచిది. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ఛాన్స్ ఉంది. మైండ్‌స్పేస్, సైబర్ టవర్స్ జంక్షన్లలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంది. వర్షం పడితే ఈ రూట్లలో ప్రయాణ సమయం సాధారణం కంటే రెట్టింపు అవుతుంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేని ఇరుకైన రోడ్ల వైపు వెళ్లకపోవడమే ఉత్తమం. సాయంత్రం వేళల్లో ఆకస్మిక వర్షాల వల్ల ఇబ్బంది పడకుండా ఆఫీస్ నుంచి బయలుదేరే ముందే రూట్ చెక్ చేసుకోండి. హైదరాబాద్ వర్షాల్లో ప్రయాణ ఇబ్బందుల నుంచి బయటపడండిలా.. రోడ్లపై నీరు నిలిచినప్పుడు హైదరాబాద్ మెట్రో రైలు ఉత్తమ ప్రత్యామ్నాయం. లోతట్టు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు ఉన్నా, మెట్రో సేవలు నిరంతరాయంగా కొనసాగుతాయి. వేగంగా గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఎంఎంటీఎస్ సేవలను కూడా వాడుకోవచ్చు. ప్రయాణం మొదలుపెట్టే ముందు డిజిటల్ పోర్టల్స్‌లో షెడ్యూల్స్ చెక్ చేసుకోండి. సొంత వాహనాల కంటే పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడటం వల్ల ట్రాఫిక్ టెన్షన్ తగ్గుతుంది. ప్రాంతం ప్రభావం ప్రత్యామ్నాయం ఐటీ కారిడార్ భారీ ట్రాఫిక్ జామ్ హైదరాబాద్ మెట్రో రైలు ప్రధాన రహదారులు రోడ్లపై నీరు నిలవడం ఔటర్ రింగ్ రోడ్ ఎయిర్‌పోర్ట్ రూట్ ప్రయాణంలో జాప్యం 90 నిమిషాల ముందస్తు ప్లానింగ్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే వారు తమ ప్లాన్ మార్చుకోవాల్సి ఉంటుంది. భారీ వర్షాల వల్ల పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వేపై వాహనాల వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్లైట్ మిస్ అవ్వకుండా ఉండాలంటే కనీసం 90 నిమిషాల ముందే బయలుదేరాలని నిపుణులు సూచిస్తున్నారు. వాతావరణ పరిస్థితుల బట్టి విమాన సర్వీసుల్లో మార్పులు ఉండవచ్చు. ఎయిర్‌లైన్ అలర్ట్స్, లైవ్ ట్రాఫిక్ మ్యాప్స్‌ను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండండి. హైదరాబాద్ వర్షాల వేళ పాటించాల్సిన భద్రతా సూత్రాలు జీహెచ్ఎంసీ ఇచ్చే అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు ఫాలో అవ్వండి. రోడ్ల మూసివేత, ట్రాఫిక్ మళ్లింపుల కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సోషల్ మీడియా ఖాతాలను గమనించండి. అత్యవసర కాంటాక్ట్ నంబర్లను సేవ్ చేసుకోండి. వర్షంలో డ్రైవింగ్ చేసే ముందు వాహనం కండిషన్‌ను చెక్ చేసుకోండి. భారీ వర్షం కురుస్తున్నప్పుడు గమ్యస్థానానికి చేరుకోవడం కంటే ప్రాణ రక్షణే ముఖ్యం. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ఈ వర్షాకాలంలో సురక్షితంగా ఉండవచ్చు.

# ఇరాన్ చర్చల వేళ ఖతార్‌లో భారీ పేలుడు

**ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సరఫరాపై ఆందోళనలు**



ఖతార్‌లోని అత్యంత కీలకమైన రాస్ లఫాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఆదివారం రాత్రి పొద్దుపోయాక ఒక భారీ పేలుడు సంభవించింది. ప్రాథమిక నివేదికల ప్రకారం.. ఈ ప్రమాదంలో కనీసం 54 మంది తీవ్రంగా గాయపడగా, సుమారు 18 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రస్తుతం సహాయక, పునరావాస (రెస్క్యూ) బృందాలు సంఘటనా స్థలంలో అవిశ్రాంతంగా పనిచేస్తూ గల్లంతైన వారి కోసం గాలిస్తున్నాయి. ఈ రాస్ లఫాన్ ప్రాంతం ఖతార్ దేశంలోనే అతిపెద్ద సహజ వాయువు ఎగుమతి కేంద్రాలలో ఒకటి. ఇక్కడి నుండే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక దేశాలకు భారీ ఎత్తున ఎల్ఎన్జి (ద్రవీకృత సహజ వాయువు) రవాణా చేయబడుతుంది. ఖతార్ ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రముఖ ఇంధన సంస్థ 'ఖతార్ ఎనర్జీ' అందించిన సమాచారం ప్రకారం.. దేశీయ గ్యాస్ ఎగుమతి టెర్మినల్‌ను తిరిగి పునఃప్రారంభించే ప్రక్రియలో భాగంగా కార్మికులు ప్లాంట్లను సక్రియం చేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ఈ ఊహించని ప్రమాదం జరిగింది. ఈ క్రమంలోనే అక్కడి 'బర్జాన్ గ్యాస్ ప్లాంట్' లో ఒక్కసారిగా పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ప్రారంభంలో అధికారులు దీనిని ఒక చిన్న సాంకేతిక ప్రమాదంగానే భావించినప్పటికీ, ఆ తర్వాత పరిశీలించగా అక్కడ జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం చాలా గణనీయమైనదని స్పష్టమైంది. ప్రస్తుతం మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చే ప్రయత్నాలతో పాటు, ఈ పేలుడుకు గల కచ్చితమైన సాంకేతిక లోపాలు లేదా కారణాలను తెలుసుకోవడానికి అధికారిక దర్యాప్తు ప్రారంభమైంది. రాస్ లఫాన్ టెర్మినల్ అనేది ఖతార్ దేశ ఆర్థిక వ్యవస్థకే కాకుండా, ప్రపంచ ఇంధన రంగానికి కూడా ఒక వెన్నెముక వంటిది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్జి ఎగుమతిదారులలో ఖతార్ అగ్రశ్రేణి దేశం కావడం వల్ల, ఇక్కడి ప్లాంట్లలో ఎలాంటి చిన్న అంతరాయం ఏర్పడినా అది కేవలం ఆ దేశంపైనే కాకుండా అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. గతంలో కూడా ప్రాంతీయ రాజకీయ ఉద్రిక్తతల సమయంలో ఈ వ్యూహాత్మక ప్రాంతంపై దాడులు జరగడం వల్ల తాత్కాలికంగా ప్లాంట్లు మూతపడిన సందర్భాలు ఉన్నాయి. అమెరికా-ఇరాన్ ఒప్పందానికి 60 రోజుల రోడ్‌మ్యాప్.. స్విస్ చర్చల్లో కీలక ముందడుగు ప్రస్తుతం పశ్చిమ ఆసియా ప్రాంతం ఇప్పటికే తీవ్రమైన రాజకీయ ఉద్రిక్తతలు మరియు సరఫరా అంతరాయాలతో సతమతమవుతోంది. దీనికి తోడు, అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధి వంటి సముద్ర మార్గాలలో పరిస్థితి అస్థిరంగా ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్, చమురు సరఫరాలపై ఒత్తిడి పెరుగుతోంది. ఇలాంటి సున్నితమైన తరుణంలో, ఖతార్ తన ఉత్పత్తిని పునఃప్రారంభించే లోపే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకోవడం అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో సరఫరా కొరత, ధరల పెరుగుదలపై ఆందోళనలను మరోసారి తీవ్రం చేసింది.

# రిటైర్డ్ ఉద్యోగిని రూ.2.50 కోట్లు తిరిగి ఇవ్వాలన్న పీఎఫ్

**సాధ్యం కాదన్న కోర్టు..**




ఉద్యోగం చేసే దాదాపు అందరికి పీఎఫ్ ఖాతా ఉంటుంది. ఈ పీఎఫ్ ఖాతాలోకి నెలకు కొంత మొత్తం వెళుతుంటుంది. ఈ సొమ్ముకు ప్రభుత్వం కొంత వడ్డీ చెల్లిస్తోంది. ఈ డబ్బంతా రిటైర్డ్ అయిన తర్వాత తీసుకోవచ్చు. అలాగే ఉద్యోగులకు పెన్షన్ కూడా వస్తుంది. అయితే అత్యవసరాలు ఉంటే పీఎఫ్ ఖాతా నుంచి కొంత మొత్తాన్ని విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంది. ఆరోగ్యం బాగా లేకపోతే, పిల్లల పెళ్లిళ్లు ఉంటే లేదా ఇల్లు కొనుగోలు చేసినప్పుడు కొంత మొత్తం డ్రా చేసుకోవచ్చు. కానీ ఓ ఉద్యోగి మాత్రం మొత్తం సొమ్మును రిటైర్డ్ అయ్యాక తీసుకున్నారు.అయితే తీసుకున్న సొమ్మును తిరిగి ఇవ్వాలని ఈపీఎఫ్ఓ అతనికి నోటీసులు ఇచ్చింది. దీంతో సదరు రిటైర్డ్ ఉద్యోగి హైకోర్టుకు వెళ్లాడు. ఈపీఎఫ్ కు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలిగింది. రిటైర్డ్ అయిన ఉద్యోగికి చెల్లించిన మొత్తాన్ని వెనక్కి ఇవ్వాలన్న పీఎఫ్ నోటీసులను హైకోర్టు కొట్టిపడేసింది. కంపెనీ తప్పు చేస్తే ఆ సొమ్మును ఉద్యోగి నుంచి రికవరీ చేయడం సరైంది కాదని పేర్కొంది. 2023లో జేవీ నృపేందర్ రావు అనే ఉద్యోగి రిటైర్డ్ అయ్యారు.ఆ తర్వాత ఆయన తనకు రావాల్సిన పీఎఫ్ మొత్తానికి దరఖాస్తు చేసుకున్నారు. నృపేందర్ రావు రావాల్సిన డబ్బును పీఎఫ్ ట్రస్ట్ ఆ నిధులను యస్ బ్యాంక్ బాండ్లలో ఇన్వెస్ట్ చేసింది. అందులో రూ.2 కోట్ల 50 లక్షలు కంపెనీ నుంచి ఆయన ఖాతాకు వెళ్లాయి. రూ.70 లక్షలు కంపెనీ వద్దే ఉన్నాయి. అయితే ఆర్‌బీఐ ఆదేశాల ప్రకారం ఆ డబ్బు ఫ్రీజ్ అయింది. యస్ బ్యాంక్ కు అంతకుముందు వరకు మినహాయింపు పొందిన పీఎఫ్ ట్రస్ట్ హోదాలో ఉండేది. కానీ మార్చి 1, 2023 ఆ హోదా సస్పెండ్ అయింది.రూల్స్ ప్రకారం ట్రస్ట్ హోదాను వదులుకున్నాక కంపెనీ తన వద్ద ఉన్న మొత్తం పీఎఫ్ నిధులను ఈపీఎఫ్ఓ ఖాతాకు బదిలీ చేయాలి. అంతేగానీ నేరుగా ఉద్యోగుల ఖాతాలో జమ చేయకూడదు. సదరు కంపెనీ ట్రస్ట్ హోదా వదులుకున్నాక జూలై 2023లో నృపేందర్ రావుకు రూ.2కోట్ల 50లక్షలు చెల్లించింది. ఇది చట్ట ప్రకారం నేరమని.. గత సంవత్సరం నృపేందర్ రావుకు పీఎఫ్ రికవరీ నోటీసులు ఇచ్చింది. 12 శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలని నోటీసుల్లో పేర్కొంది. దీన్ని సవాల్ చేస్తూ నృపేందర్ రావు హైకోర్టును ఆశ్రయించారు. కేసు వాదనలు విన్న జస్టిస్ నాగేష్ భీమపాక నేతృత్వంలోని హైకోర్టు బెంచ్ తీర్పు వెలువరించింది.

# క్లే క్రాఫ్ట్ ఇండియా ఐపీఓ మీకు షేర్లు దక్కాయా



స్టేటస్ చెక్ చేసుకోవడం ఎలాగో ఇక్కడ చూడండి క్లే క్రాఫ్ట్ ఇండియా ఐపీఓ అలాట్‌మెంట్ స్టేటస్ నేడు వెలువడనుంది. జైపూర్ కేంద్రంగా పనిచేసే ఈ టేబుల్‌వేర్ బ్రాండ్ ప్రయాణంలో ఇది ఒక కీలక ఘట్టం. లోకల్ మార్కెట్ నుంచి నేషనల్ స్టేజ్‌కు ఎదిగిన ఈ కంపెనీ షేర్ల కోసం ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న ఇన్వెస్టర్లు ఇప్పుడు రిజిస్ట్రార్ పోర్టల్ ద్వారా తమకు షేర్లు కేటాయించబడ్డాయో లేదో చెక్ చేసుకోవచ్చు. దేశీయ రిటైల్ బ్రాండ్‌లపై ఇన్వెస్టర్లకు పెరుగుతున్న నమ్మకానికి ఈ ఐపీఓ ఒక నిదర్శనం. నేడు అలాట్‌మెంట్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, అందరి దృష్టి రీఫండ్ ప్రాసెస్‌పై ఉంటుంది. షేర్లు దక్కని ఇన్వెస్టర్ల బ్యాంక్ ఖాతాల్లో బ్లాక్ అయిన నిధులు రేపటి (జూన్ 23) కల్లా అన్‌బ్లాక్ అవుతాయి. ఇక షేర్లు పొందిన లక్కీ ఇన్వెస్టర్ల డీమ్యాట్ ఖాతాల్లోకి అదే సమయానికి షేర్లు క్రెడిట్ అవుతాయి. కంపెనీ స్టాక్ మార్కెట్‌లో అధికారికంగా లిస్ట్ కావడానికి ముందే ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరుగుతుంది. ఈ టైమ్‌లైన్స్ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సమర్థవంతంగా ప్లాన్ చేసుకోవడానికి సహాయపడతాయి. క్లే క్రాఫ్ట్ ఇండియా ఐపీఓ అలాట్‌మెంట్ స్టేటస్ ఇలా చెక్ చేసుకోండి మీరు మీ అలాట్‌మెంట్ స్టేటస్‌ను 'స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్' వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. అక్కడ ఉన్న ఐపీఓల జాబితా నుండి క్లే క్రాఫ్ట్ ఇండియాను ఎంచుకోవాలి. ఆ తర్వాత మీ పాన్ కార్డ్ నంబర్ లేదా అప్లికేషన్ నంబర్‌ను ఎంటర్ చేస్తే మీ స్టేటస్ కనిపిస్తుంది. వేలాది మంది రిటైల్ ఇన్వెస్టర్లకు తమ ఇన్వెస్ట్‌మెంట్ పురోగతిని తెలుసుకోవడానికి ఇది అత్యంత వేగవంతమైన మరియు సురక్షితమైన మార్గం. ఈవెంట్ అంచనా తేదీ అలాట్‌మెంట్ ఖరారు జూన్ 22, 2026 రీఫండ్ ప్రారంభం జూన్ 23, 2026 షేర్ల క్రెడిట్ జూన్ 23, 2026 లిస్టింగ్ తేదీ జూన్ 24, 2026 ప్రస్తుతం భారత స్టాక్ మార్కెట్‌లో ఎస్ఎమ్ఈ ఐపీఓలకు విపరీతమైన క్రేజ్ కనిపిస్తోంది. భారీ కంపెనీలతో పోలిస్తే వీటిలో గ్రోత్ పొటెన్షియల్ ఎక్కువగా ఉంటుందని రిటైల్ ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అయితే, పెట్టుబడి పెట్టే ముందు కంపెనీ ఆర్థిక స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించడం చాలా ముఖ్యం. క్లే క్రాఫ్ట్ ఇండియా స్థిరమైన ఆదాయ వృద్ధిని కనబరుస్తూ ఆధునిక ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటోంది. భారత స్టాక్ మార్కెట్ మరింత పరిణతి చెందుతోందనడానికి ఈ ట్రెండ్ ఒక ఉదాహరణ. 3.5ఖ 138 క్లే క్రాఫ్ట్ ఇండియా ఐపీఓ: ఒక సక్సెస్ స్టోరీ క్వాలిటీ సెరామిక్స్ అందించాలనే బలమైన సంకల్పంతో క్లే క్రాఫ్ట్ ఇండియా ప్రయాణం మొదలైంది. ఒక చిన్న వర్క్‌షాప్‌గా ప్రారంభమై, నేడు ప్రముఖ హోటళ్లు, ఎయిర్‌లైన్స్‌కు సేవలందించే స్థాయికి ఎదిగింది. ఒక ఫ్యామిలీ బిజినెస్ పబ్లిక్ మార్కెట్‌లోకి ఎలా విజయవంతంగా అడుగుపెట్టవచ్చో చెప్పడానికి ఈ కంపెనీ ఒక రోల్ మోడల్. ఇది దేశీయ తయారీ రంగంలో ఉన్న అపారమైన అవకాశాలను చాటిచెబుతోంది. మార్కెట్ కదలికలను అర్థం చేసుకోవడం వల్ల దీర్ఘకాలంలో మంచి సంపదను సృష్టించవచ్చు. ఒకవేళ ఈ ఐపీఓలో మీకు షేర్లు దక్కకపోయినా నిరాశ చెందకండి, రాబోయే మరిన్ని ఎస్ఎమ్ఈ అవకాశాలను గమనిస్తూ ఉండండి. ఇలాంటి చిన్న కంపెనీలు భవిష్యత్తులో పెద్ద ఆస్తులుగా మారే అవకాశం ఉంది. లేటెస్ట్ లిస్టింగ్ వార్తల కోసం ఎప్పటికప్పుడు అధికారిక ఎక్స్ఛేంజ్ నోటిఫికేషన్లను ఫాలో అవ్వండి. ఎదుగుతున్న వ్యాపారాల్లో క్రమబద్ధంగా పెట్టుబడి పెట్టడం అనేది సంపద సృష్టికి ఒక తెలివైన మార్గం.



# 112వ చిత్రానికి ముహూర్తం ఖరారు

అగ్ర కథానాయకుడు బాలకృష్ణ వరుసగా సినిమాల్ని పట్టాలెక్కిస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 111వ సినిమా చిత్రీకరణ ఇటీవలే మొదలైంది. ముంబయి నేపథ్యంలో సాగే ఈ కథలో బాలకృష్ణ శక్తివంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇదిలావుండగా బాలకృష్ణ 112 చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సంచలన కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ సినిమాను ఎస్ఎల్‌వీ సినిమాస్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని నిర్మించబోతున్నారు. ఈ చిత్రాన్ని ఈ నెల 25న ఏపీ రాజధాని అమరావతి సమీపంలోని వెంకటాయపాలెం టీటీడీ ఆలయంలో ఘనంగా ప్రారంభించబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో ప్రకటించనున్నారు



# అతనికే అప్పగించండి!

సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే తారల్లో శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ ముందు వరుసలో ఉంటుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ముద్దుగుమ్మ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పింక్ కలర్ నైట్ సూట్‌లో ఉన్న ఓ ఫొటోని ఇన్‌స్టాలో పోస్ట్ చేసి, దాని కింద.. 'ఒకవేళ నేను తప్పిపోతే.. దయచేసి శిఖర్ పహారియాకు నన్ను అప్పగించండి' అంటూ ఓ చమత్కారమైన సందేశాన్ని పొందుపరిచింది జాన్వీ. ప్రస్తుతం ఈ పోస్ట్‌పై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'ఎంతో ముద్దుగా ఉంది' అంటూ ఒకరు కామెంట్ చేస్తే, 'రిలేషన్‌షిప్ గోల్స్' అంటూ మరొకరు అభినందించారు. జాన్వీ, శిఖర్ పహారియా గత కొంతకాలంగా రిలేషన్‌లో ఉన్న విషయం విదితమే. అయితే, ఈ బంధాన్ని అధికారికంగా మాత్రం వారు ధృవీకరించలేదు. గతంలో 'శిఖర్' అనే పేరున్న నెక్లెస్‌ని జాన్వీ ధరించి కనిపించడం, శిఖర్ కూడా జాన్వీ నటించిన సినిమాలను సోషల్ మీడియా వేదికగా ప్రశంసించడం, వీటితోపాటు గత ఏడాది జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జాన్వీతో కలిసి శిఖర్ కూడా సందడి చేయడం.. ఇవన్నీ వీరి రిలేషన్ రూమర్స్‌కి బలాన్ని చేకూర్చాయి. జాన్వీ రీసెంట్ పోస్ట్‌తో అది రూఢీ అయ్యింది.



# భాగ్యనగరిలో మెగా హంగామా

అగ్ర హీరో చిరంజీవి ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఆయన కేఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో తన 158వ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మక కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రం ఇటీవలే పొల్లాచ్చిలో కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్నది. సోమవారం నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ మొదలైంది. షెడ్యూల్‌కీ షెడ్యూల్‌కీ ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా యమస్పీడ్‌లో షూటింగ్‌ని కానిచ్చేస్తున్నారు దర్శకుడు బాబీ. దానికి మెగాస్టార్ కూడా కావాల్సినంత సహకారం అందిస్తున్నారు. ఈ తాజా షెడ్యూల్‌లో చిరంజీవితోపాటు ప్రధాన తారాగణమంతా పాల్గొంటున్నారు. సినిమాలోని కీలకమైన టాకీ పార్ట్‌ని ఈ షెడ్యూల్‌లో పూర్తి చేయనున్నారు. ఇదిలావుంటే.. తాజాగా పొల్లాచ్చీ షెడ్యూల్‌కి సంబంధించిన విశేషాలను తెలియజేస్తూ ఓ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. అక్కడ కొంత టాకీతోపాటు యాక్షన్ సీక్వెన్స్ కూడా తీసినట్టు ఈ వీడియో చూస్తే తెలుస్తున్నది. బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరు–బాబీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రెస్టేజియస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర రెండు విభిన్నకోణాల్లో సాగుతుందని ఇన్‌సైడ్ టాక్. చిరంజీవి కూతురుగా అనస్వర రాజన్ నటిస్తున్న ఈ సినిమాలో నివేద పేతురాజ్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్నది. హీరోయిన్, ఇతర నటీనటుల వివరాలు ప్రకటించాల్సివుంది. ఈ చిత్రానికి కెమెరా: విజయ్ కార్తీక్ కన్నన్, సంగీతం: తమన్.




# కొత్తవారికి అవకాశాలు కల్పిస్తాం!

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) నిర్వహించిన 'టీఎఫ్‌సీసీ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2026' ప్రదానోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. టీఎఫ్‌సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యూరీ ఛైర్మన్, నటి ఇంద్రజ విజేతలకు అవార్డులను ప్రదానం చేశారు. శ్రీనుగాడి సైకిల్ స్టోరీ, సైబర్ స్లేవరీ, మాతృదేవోభవ షార్ట్ ఫిల్మ్‌లు వరుసగా ఉత్తమ, ద్వితీయ, తృతీయ చిత్రాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 12 ఏళ్లయిన సందర్భంగా ఈ అవార్డులను అందజేశామని అన్నారు. కేవలం 15రోజుల వ్యవధిలోనే ఈ కాంటెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించామని, 60కిపైగా ఎంట్రీలు వచ్చాయని, విజేతలకు ఇండస్ట్రీలో అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది మరింత భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, నగదు బహుమతుల్ని కూడా పెంచుతున్నామని ప్రతాని రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే గొప్ప లక్ష్యంతో ఆర్.కె.గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని, అద్భుతమైన స్పందన లభించిందని జ్యూరీ ఛైర్మన్ ఇంద్రజ ఆనందం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో టీఎఫ్‌సీసీ వైస్ ప్రెసిడెంట్ గురురాజ్, ఫైట్ మాస్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com